

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 27 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 17


## కేసీఆర్ చరిత్ర అబద్దాల చరిత్ర



కేసీఆర్ జీవితమంతా ఫామ్ హౌసే

ప్రతిపక్ష నేతగా ఏడాది నుంచి అసెంబ్లీకి రాని కేసీఆర్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు ఆత్మహత్యలలో 1వ స్థానంలో తెలంగాణ

కేసీఆర్ ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వస్తున్నారు

బీఆర్ఎస్ పార్టీ నిర్వహించేంది రజతోత్సవ సభ కాదు అనైతిక సభ

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

4 లో



## బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత సంక్షోభం తథ్యం

వరంగల్ కు ఇచ్చిన ఒక హామీ కూడా నెరవేర్చలేదు

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి

బిఆర్ఎస్ పాలన మొత్తం అవినీతి, అక్రమాలే

రైతులను నిండా ముంచిన పార్టీ బీఆర్ఎస్

బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి

6 లో

# బిఆర్ఎస్ రజతోత్సవ సంబరం

### నేడు ఎల్కతుర్తి లో గులాబీ జాతర

### 25 ఏండ్ల ఆవిర్భావ మహాసభకు భారీగా ఏర్పాట్లు

### దేశంలోనే అతిపెద్ద సభగా రికార్డు..!



ఎల్కతుర్తి (భీమదేవరపల్లి), ఏప్రిల్ 25(మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా 25 ఏళ్ల క్రితం ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్), రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర మిగతా 2లో..

## హరీష్ రావుకు యమ క్రేజీ

బ్రహ్మ రథం పట్టిన బీఆర్ఎస్ శ్రేణులు



7 లో

## అధికారం ఉన్నా..లేకున్నా.. బిఆర్ఎస్ ఎప్పుడు ప్రజాపక్షమే..!

తెలంగాణ ఆత్మగౌరవ భావుటా ఎగరవేసిన పార్టీ బిఆర్ఎస్

చరిత్రలోనే అతిపెద్ద బహిరంగ సభకు వరంగల్ వేదికైంది

బిఆర్ఎస్ సభతో కాంగ్రెస్ నాయకుల్లో టెన్షన్

ఎల్కతుర్తి సభాస్థలిలో మాజీ మంత్రి హరీష్ రావు



2 లో







# అధికారం ఉన్నా..లేకున్నా..
# బిఆర్ఎస్ ఎప్పుడు ప్రజాపక్షమే..!



## బిఆర్ఎస్ రజతోత్సవ సంబరం

మొదటి పేజీ తరువాయి..

బిఆర్ఎస్ గా మార్చుకున్న గులాబీ పార్టీకి ఆ తర్వాత అధికారం దూరమైంది. బి ఆర్ ఎస్ నిర్వహించే రజతోత్సవ సభ దేశంలోని అతిపెద్ద సభగా రికార్డు సృష్టించే అవకాశం ఉంది. రేపు హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు 1300 ఎకరాల సువిశాల ప్రదేశంలో భారీగా ఏర్పాట్లు పూర్తి చేశారు.400 మంది అతిరథ మహా నాయకులు కూర్చునేలా బాహుబలి వేదికను ముస్తాబు చేశారు.ఈ సభకు గతంలో ఎప్పుడూ లేనివిధంగా జన సమీకరణ చేపట్టుతోంది. అదే స్థాయిలో గులాబీ శ్రేణులు ఏర్పాట్లను సైతం పూర్తి చేసింది. తెలంగాణ రాష్ట్రంలోనే ఈ సభ అత్యంత కీలకంగా మారింది. రజతోత్సవ సభా వేదికపై నుండి కేసీఆర్ మరోసారి తన మార్కుతో వ్యూహాత్మకమైన రాజకీయ విమర్శలతో అధికార పార్టీకి చుక్కలు చూపేందుకు సిద్ధమయ్యారు.

### పార్టీ వైభవం ఉట్టిపడేలా భారీ ఏర్పాట్లు..

రేపు జరగనున్న రజతోత్సవ వేడుకలకు గులాబీ శ్రేణులు ఆశగా ఎదురుచూస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి సుమారు పది లక్షలకు పైగా సభకు తరలించేందుకు పార్టీ కార్యకర్తలు నిర్విరామంగా కృషి చేస్తున్నారు. బాహుబలి సభా వేదికపై కెసిఆర్ ప్రసంగం సభా ప్రాంగణం మొత్తం క్లారిటీగా కనిపించే విధంగా భారీ ఎల్ఈడి స్క్రీన్లు సైతం ఏర్పాటు చేశారు. సభా ప్రాంగణం మొత్తం చల్లటి వాతావరణం ఉండే విధంగా టెంట్లు, కూలర్లతో అత్యాధునిక టెక్నాలజీని వాడి కార్యకర్తలకు, ప్రజలకు రక్షణ కల్పించేలా సర్వం సిద్ధం చేశారు. సభకు తరలివచ్చే ప్రజానీకానికి 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేశారు. త్రాగునీటికి సమస్య లేకుండా వాటర్ బాటిల్స్ తెప్పించారు.

### 1000 ఎకరాల్లో పార్కింగ్ స్థలం..

రజతోత్సవ సభ కోసం తెలంగాణ నలుమూలల నుంచి వేలాదిగా వాహనాలు తరలివస్తాయి. అందుకే పార్కింగ్ సమస్య తలెత్తకుండా ఏకంగా పార్కింగ్ కోసం వెయ్యి ఎకరాలు కేటాయించారు. మూడు జిల్లాలకు కేంద్ర బిందువుగా ఉన్న ఎల్కతుర్తి కి వాహనాలు సులువుగా చేరుకునేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. విద్యుత్ సమస్య రాకుండా సుమారు 200 జనరేటర్ లను సిద్ధం చేశారు. వడదెబ్బ తగలకుండా తాత్కాలిక ఆసుపత్రి,100 కు పైగా వైద్య బృందాలను సభా ప్రాంగణంలో అందుబాటులో ఉంచారు. 20 అంబులెన్సులను సైతం ఏర్పాటు చేశారు. తాత్కాలిక టాయిలెట్స్, సభకు వచ్చే వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకునేందుకు 2000 మంది వాలంటీర్లు అందుబాటులో ఉంచారు. ఈ మహా జాతరను పండగల జరుపుకునేందుకు గులాబీ దళం సన్నద్ధమైంది.

**తెలంగాణ ఆత్మగౌరవ భావుటా ఎగరవేసిన పార్టీ బిఆర్ఎస్**

**చరిత్రలోనే అతిపెద్ద బహిరంగ సభకు వరంగల్ వేదికైంది**

**బి ఆర్ ఎస్ సభతో కాంగ్రెస్ నాయకుల్లో టెన్షన్**

**ఎల్కతుర్తి సభాస్థలిలో మాజీమంత్రి హరీష్ రావు**

ఎల్కతుర్తి (భీమదేవరపల్లి) ఏప్రిల్ 26(మేజర్ న్యూస్ సూర్య): అధికారం ఉన్నా.. లేకున్నా.. 'బి ఆర్ ఎస్' ఎప్పుడు ప్రజాపక్షమే అని, తెలంగాణ ఆత్మగౌరవ భావుటా ఎగురవేసిన పార్టీ బి ఆర్ ఎస్ అని మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. ఎల్కతుర్తి బి ఆర్ ఎస్ రజతోత్సవ సభాస్థలిని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లపై హర్షం వ్యక్తం చేస్తూ, స్థానిక నాయకులని అభినందించారు. అనంతరం మీడియా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బి ఆర్ ఎస్ రజతోత్సవం అంటే తెలంగాణ ప్రజల పండుగని, తెలంగాణ రాష్ట్ర సాధన ప్రధాన లక్ష్యంగా పార్టీ ఆవిర్భవించి, రాష్ట్రాన్ని సాధించిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేశామన్నారు. చరిత్రలో నిలిచిపోయే బి ఆర్ ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు వరంగల్ వేదికైందని, గులాబీ జెండాకు అన్ని సమయాల్లో ఓరుగల్లు అండగా నిలిచిందని పేర్కొన్నారు. రజతోత్సవ సభకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసిన ఉమ్మడి జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో తిరిగి బి ఆర్ ఎస్ అధికారంలోకి వస్తుందని, ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కెసిఆర్ నాయకత్వాన్ని ప్రజలు మళ్ళీ కోరుకుంటున్నారని అన్నారు. సభకు వెళ్లాలి.. కెసిఆర్ స్పీచ్ వినాలని ప్రజలు



ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారని అన్నారు. బి ఆర్ ఎస్ భారీ బహిరంగ సభతో కాంగ్రెస్ నాయకుల్లో టెన్షన్ మొదలైందని, ఎవరు ఎన్ని కుట్రలు చేసినా వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బి ఆర్ ఎస్ పార్టీయే అని పేర్కొన్నారు. తమ పార్టీ నుంచి వచ్చే నాయకులు, కార్యకర్తల కంటే బయటి ప్రజలే స్వచ్ఛందంగా సభకు హాజరవుతున్నారని అన్నారు. కొత్త పథకాల అమలు దేవుడెరుగు.. ఉన్న పథకాలను బంద్ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని ఆరోపించారు. శృతి.. గతి లేని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక, రాష్ట్ర ఆదాయం తగ్గుముఖం పట్టిందన్నారు. రేవంత్ రెడ్డి వి మాటలు తప్పా.. చేతలు లేవని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చి తప్పిన చరిత్ర రేవంత్ రెడ్డి దే అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంచనాలకు మించిన జనం ఈ సభకు వస్తారని, ఎడ్లబండ్లు,



వాహనాలు, సైకిల్లు, పాదయాత్ర గా ప్రజలు సభకు తరలివస్తున్నారని అన్నారు. ట్రాఫిక్ జామ్ చేసి సభకు అంతరాయం కలిగించే ప్రయత్నం చేస్తుందని, కార్యకర్తలే వాలంటీర్లుగా సమన్వయంతో ట్రాఫిక్ జామ్ కాకుండా చూసుకోవాలన్నారు. ఓపికతో, స్వీయ క్రమశిక్షణ తో, ప్రతి ఒక్కరు సమన్వయం పాటించాలన్నారు. ప్రపంచం తలకిందులైన ప్రతి ఒక్కరూ సభకు చేరుకొని కెసిఆర్ ప్రసంగాన్ని వినాలన్నారు. కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేలా దీవించేందుకు ప్రజలు సభకు చేరుకొని బి ఆర్ ఎస్ రజతోత్సవ సభను దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఒడితల సతీష్ కుమార్, దాస్యం వినయ్ భాస్కర్, సుదర్శన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# ఘనంగా అంతర్జాతీయ భారత్ సమ్మిట్ వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న పాలకుర్తి శాసన సభ్యురాలు**

**మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి**

తొర్రూర్ ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ (సూర్య) : హైదరాబాద్లోని హైటెక్స్ నోవ టల్లో ఘనంగా జరిగిన అంతర్జాతీయ భారత్ సమ్మిట్ వేడుకలకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య





అతిథులుగా హాజరయ్యారు.ఈ వేడుకలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డికూడా పాల్గొన్నారు. వారు జాతీయ సమాఖ్య అభివృద్ధిపై, సమగ్ర భారత నిర్మాణంలో యువత పాత్రపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచి. ఎమ్మెల్యే యశస్విని రెడ్డిఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఉగ్రవాదం మన దేశ సమగ్రతకు గొడ్డలి పెట్టని, దేశ భద్రతకు పెనుముప్పు అన్నారు. ఉగ్రవాద నిర్మూలనకు రాజకీయాలకతీతంగా అన్ని పార్టీలు ముక్తకంఠంతో, బలంగా నిరోధించాలన్నారు. ప్రతిసారి శాంతి కోరుకుంటాం కానీ, దేశ విభజనను




కోరే శక్తులకు కఠినంగా తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని తెలిపారు.కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరులకు ఘనమైన నివాళులు అర్పిస్తున్నాను అని తెలిపారు. వారి త్యాగం వృథా కాకుండా. దేశభద్రతను మరింతగా బలోపేతం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం దీని పట్ల తీవ్రమైన చర్యలు తీసుకోవాలని నేను ఆమె కోరారు..భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శాంతి, సుస్థిరత, అభివృద్ధి కోసం అందరం కలసి కట్టుగా పని చేయాలని ఆమె కోరారు.వారి ప్రసంగం సభలోని ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. దేశ భద్రత, అభివృద్ధి, యువత పాత్రపై ఆమె చేసిన పిలుపు స్ఫూర్తిదాయకంగా మారింది. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, వివిధ హోదాలో ఉన్న రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, ప్రముఖులు, తదితరులు, పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు

### అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.






కన్నాయిగూడెం, ఏప్రిల్ 26(మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి' (ఆర్.ఓ.ఆర్) చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు కలుగుతాయని, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శనివారం కన్నాయిగూడెం మండలకేంద్రంలోని రైతు వేదికలో భూభారతి నూతన చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని భూభారతి చట్టంపై, అందులో పొందుపర్చిన అంశాల గురించి కలెక్టర్ రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం చారిత్రక మార్పు దిశగా ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం ఉపకరిస్తుందని, రైతుల భూములకు భరోసా కల్పిస్తుందని సూచించారు. భూ సమస్యలు కలిగిన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని నాలుగు మండలాలలో దీనిని ఈ నెలాఖరు వరకు ప్రయోగాత్మకంగా అమలు చేస్తారని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వం దృష్టికి వచ్చే ఇతర ఏవైనా అంశాలు, సమస్యలను కూడా పరిశీలించి ఈ చట్టంలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలోపు వాటిని పరిష్కరిస్తారని అన్నారు. తమకు న్యాయం జరగలేదని భావిస్తే రైతులు ఆర్డీఓకు, అనంతరం కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ లో కూడా అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాది కాలం లోపు భూ సంబంధిత సమస్యలపై అర్జీలు పెట్టుకునే అవకాశం కల్పించారని వివరించారు. ఆన్లైన్లో భూ భారతి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల వ్యవస్థ ఉంటుందని, ఈ చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన భూధార్ కార్డులను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు భూభారతి చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, మిగితా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు. ఇదివరకటి ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూ భారతి పోర్టల్ లో ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు.సాదాబైనామా దరఖాస్తుల క్రమబద్ధీకరణకు సంబంధించి కూడా త్వరలోనే ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను జారీ చేయనుందని తెలిపారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంలోని కీలక అంశాలైన భూ రికార్డులలో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్దీకరణ, పట్టాదారు పాసు పుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు పొందడం ఎలా అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. అనంతరం ఆయా అంశాలపై రైతులు వెలిబుచ్చిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సదస్సులో తహసిల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఓ అనిత, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

---

## అంగన్వాడి పిల్లలను బడిలో చేర్పించి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దాం

### ఇన్చార్జి సిడిపిఓ విజయ



తాడ్వాయి ఏప్రిల్ 26మేజర్ న్యూస్ సూర్య : అంగన్వాడి కేంద్రాలలో పిల్లలను చేర్పించి పిల్లల భవిష్యత్తుకు బాటలు వేద్దామని ఇన్చార్జి సిడిపిఓ విజయ అన్నారు. శనివారం ఇందిరానగర్, నర్సింగాపూర్, తాడ్వాయి గ్రాడ్యుయేట్ చిన్నారులకు గ్రాడ్యుయేట్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 3 నుంచి 6 సంవత్సరాల చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో ఫ్రీ స్కూల్ నిర్వహిస్తామని చిన్నారులకు ఆట,పాటలతో పాటుగా మేధో శక్తిని జ్ఞాపక శేక్తిని పెంచే విధంగా అంగన్వాడీ కేంద్రాలలో బోధన నిర్వహిస్తామని ప్రవేట్ పాఠశాలకు భిన్నంగా తమ పాఠశాలలో అనేకమైన ఈ వేంట్స్ నిర్వహిస్తూ అట బొమ్మలతో చిన్నారులకు ఆడిస్తూ పడిస్తూ విద్యను అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రలలో విద్యార్థులకు చిన్నారులకు యూనిఫామ్ బుక్స్ భోజనంతో పాటు న్యూట్రిషన్ ఫుడ్ ను అందిస్తున్నామని అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులను చేర్పించి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రంలో ఎన్జీవో మాస్టర్ ప్రదం, ట్రేనర్ బండారి అనిల్ కుమార్, అంగన్వాడీ టీచర్స్ రజిత,జమునరాని,రుక్మిణి పిల్లల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

---

## అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేయండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్



ఖానాపురం, ఏప్రిల్ 26 ,మేజర్ న్యూస్ సూర్య: అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులు ఆదేశించారు. శనివారం వరంగల్ జిల్లా నర్సంపేట మునిసిపల్ పరిధిలో, ఖానాపూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా కొనసాగుతున్న రెండో దఫా గృహాల నిర్మాణాల కోసం లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియను పరిశీలించారు.ఇళ్ల నమోదు చేసిన సమాచారాన్ని (డేటా), భౌతికం గా పరిశీలించారు. ఇళ్ల కేటాయింపుకు అర్హులేనా కదా అన్న విషయాన్ని డేటా ఆధారం గా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు నిర్వహిస్తున్న సర్వే విధానాన్ని పరిశీలించారు. ప్రభుత్వ నిబంధల మేరకు అర్హుల గుర్తింపు అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతో జరగాలన్నారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు నియమించిన ప్రత్యేక అధికారి జాగ్రతతో ఫీల్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు.ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అధికారులకు సూచించారు. ఈనెల 30 వరకు అర్హతల పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. భూమి విస్తీర్ణం 60 గజాలకు మించకూడదని అన్నారు. గతంలో బేస్మెంట్, పిల్లర్స్ కట్టిన వారు ఇందిరమ్మ పథకానికి అర్హులుకారనే విషయాన్ని గుర్తించాలనీ, ఇందిర మ్మ ఇళ్ల పథకం నకు ఎంపికైన వారు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి ప్రొసీడింగ్స్ అందిన తర్వాతే నూతన ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోసుకుని ప్రారంభించాలని అన్నారు.కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, హౌసింగ్ ప్రాజెక్ట్ అధికారి గణపతి, నర్సంపేట మునిసిపల్ కమిషనర్ జోనా, ప్రత్యేక అధికారులు, , వార్డ్ ఆఫీసర్లు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు,పాల్గొన్నారు.





## కేసీఆర్ చరిత్ర అబద్దాల చరిత్ర

### మిగులు బడ్జెట్ తో ఉన్న ధనిక రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ సూర్య: కేసీఆర్ చరిత్ర అబద్దాల చరిత్ర అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ సోనియమ్మ కాళ్లు మొ క్కి తెలంగాణ కాంగ్రెస్ వల్లే వచ్చిందని నాడు ప్రజలకు చెప్పింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మిగులు బడ్జెట్ తో ఉన్న ధనిక రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఏం చేశారో చెప్పి నేడు ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ సభను జరుపుకోవాలని రేవూరి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ నిర్వహించేది రజతోత్సవ సభ కాదని , అనైతిక సభ అని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంల మిగులు బడ్జెట్ తో ఉన్న ధనిక రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారని పేర్కొన్నారు. తప్పుడు ప్రచారాలతో కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం ఎంత వరకు సమంజమని ప్రశ్నించారు. ఏ కాస్త రాజకీయ నైతికత ఉంటే బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే లను రాజీనామా చేయించి , ఎన్నిక లకు రావాల ని కేసీఆర్ కు సవాల్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కల సహకారం చేసిం ది కాంగ్రెస్ పార్టీ అని, తల్లి సోనియమ్మ అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు ఆత్మహత్య లలో 1వ ఉందని చెప్పారు. నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ 2 లక్షల లోపు రైతు రుణ మాఫీ , సన్న వడ్ల కు 500 రూపాయల బోనస్, సకాలంలో వడ్ల కొనుగోలు చేస్తున్నా మని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో వర్షాలు వచ్చినా వరదలు వచ్చినా కనీసం ప్రజలను పరామర్శించలేదని ఫామ్ హౌస్ దాటలేదని తెలిపారు. అధికారంలో ఉన్న వాడు సచివాలయానికి రాలేదని, ప్రతి పక్ష నేతగా ఏడాది నుంచి అసెంబ్లీకి రాలేదని అన్నారు. కేసీఆర్ జీవితమంతా ఫామ్ హౌసే అని నేడు ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వస్తున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడం, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు , జీవితాలతో కేసీఆర్ అడుకుంటున్నాడని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామిని అంచల వారిగాఆ ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తామని, గురుకుల పాఠశాల విద్యార్థులకు 40 డైట్ చార్జెస్, ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ అత్మీయ భరోసా, కొత్త రేషన్ కారడ్స్ , మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, సన్న బియ్యం పంపిణీ తదితర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి పాడి కల్పనా దేవి, కుంకుమేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ దొంగల అరెస్ట్

### ఎస్ఐ పిల్లల రాజు



దంతాలపల్లి ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ (సూర్య) : బైకు దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను పట్టుకు న్నట్లు, దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ఇటీవల దంతాలపల్లి గ్రామంలో బాణోత్ భద్రు బైక్ దొంగతనం జరిగిందని. ఆ కేసులో ముగ్గురు దొంగల పట్టుకొని వారి వద్ద నుండి నాలుగు బైకులు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. వీరు తొర్రూరు సర్కిల్ లో పలు పోలీస్ స్టేషన్ ల పరిధుల్లో బైక్ లు దొంగిలించారని..నిందితుల వివరాలు.చింతలపల్లి గ్రామానికి చెందిన ఎస్.కె మహమ్మద్ వయసు 24 సంవత్సరాలు, రాసాల మణికంత, బెరిశెట్టి గూడెం గ్రామానికి చెందిన మిడతపల్లి నవీన్ వయసు 22 సంవత్సరాలు, అని ఎస్ ఐ పత్రికకు వివరాలు వెల్లడించారు.

# భూభారతి చట్టం ద్వారా

# రైతు భూసమస్యల పరిష్కారం

### జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

ఏటూరునాగారం. ఏప్రిల్. 26.మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం-2025 ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. శనివారం ఐటిడిఏ, ఏటూరు నాగారం కార్యాలయం లో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలు, హక్కుల ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం ఉందని, తద్వారా ఎంతోమంది రైతుల సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. చట్టంలో కీలకమైనది అప్పీలు వ్యవస్థ అని, ఎవరైనా రైతుకు అన్యాయం జరిగినట్లయితే ఆపిల్ వ్యవస్థ ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. తహసిల్దార్, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్, సి సి ఎల్ ఎ






స్థాయిలలో అప్పిలు చేసుకోవచ్చని తెలిపారు. గ్రామాలలో చాలావరకు భూమి హద్దుల గొడవలు ఉంటాయని, కానీ భూభారతిలో రీ సర్వే, కొనుగోలు, పాలు పంపకాలు, దస్తావేజులు, విరాసట్ పట్టా మార్పిడికి తప్పనిసరిగా కమతం జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ గొడవలు ఉండవని తెలిపారు. భూభారతి చట్టంలో బాధితులకు న్యాయ సలహా వ్యవస్థ ఉందని, గతంలో గ్రామాలలో గ్రామ పరిపాలన, వి ఆర్ ఓ / వి.ఆర్.ఏ వ్యవస్థ ఉండేవని, వారిని ఇతర శాఖలలో సర్దుబాటు చేయడం వల్ల గ్రామాలలో భూ సమస్యలు పెరిగాయని, త్వరలో గ్రామ పాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్ల నియామకంతో భూ సమస్యలను తగ్గించవచ్చని తెలిపారు. విరాసత్ మార్పిడికి వారసులకు అందరికీ నోటీసులు జారీ చేసే ప్రక్రియ ఉందని, భవిష్యత్తులో ఎలాంటి గొడవలు ఉండవని తెలిపారు. ప్రతి రైతు భూభారతి చట్టంలోని అంశాల పట్ల అవగాహన చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగదీశ్వర్, మండల అధికారులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూ భారతి

### జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ

### కొయ్యూరు రైతు వేదికలో భూభారతి చట్టంపై అవగాహన

మల్హర్. ఏప్రిల్, 26 మేజర్ న్యూస్ సూర్య : భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి ఆర్వోఆర్ 2025 చట్టాన్ని అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కొయ్యూరు రైతువేదికలో జరిగిన భూ భారతి నూతన రెవెన్యూ చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా చట్టం యొక్క ప్రాధాన్యతలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల హక్కులు కల్పనకు భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్లో అనేక సమస్యలకు పరిష్కారం కాకుండా పెండింగ్ ఉన్నాయని, కానీ అలాంటి అన్ని సమస్యలు భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించబడతాయని అన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీసేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ లో ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్ పై ప్రత్యేక దృష్టిసారించారన్నారు. ప్రతి ఏడాది డిసెంబర్ 31న భూ భారతి చట్టంలోని నిబంధనల ప్రకారం భూ రికార్డులను అప్డేట్ చేస్తామన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు






వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధా రంగానే బ్యాంకర్లు రుణాలు అందచేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదా బైనామాకు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ సమగ్రమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనిపై ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసర మైతే ఉచిత న్యాయ సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ చట్టంతో భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని తద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా ఉంటాయని అన్నారు. ధరణి నుంచి కొత్త పోర్టల్ భూ భారతికి మారుతున్నందున ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లడానికి పైలెట్ స్టడీ క్రింద రాష్ట్రంలో 4 మండలాలు ప్రభుత్వం ఎంపిక చేసి రైతు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మే నెలలో మన జిల్లా నుండి ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకోనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసిల్దార్ రవికుమార్, సింగిల్ విండో చైర్మన్ మొండయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ దండు రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితెల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అయిత రాజిరెడ్డి, రైతులు వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నూతన చట్టం ద్వారా పకడ్బందీగా రెవెన్యూ రికార్డులు




భూ భారతి చట్టం ద్వారా ఉచిత న్యాయ సేవలు, క్షేత్రస్థాయిలో

నిరుపేదలకు అండగా నూతన చట్టం

జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

సన్న బియ్యం పథకం దేశానికి ఆదర్శం

ప్రతి భూ సమస్యల పరిష్కారానికి

గొప్ప వేదిక నూతన భూభారతి చట్టం

ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళి అర్పించిన రెవెన్యూ సదస్సు

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య






బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య.,ఏప్రిల్ 26: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పథకం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం – 25, అవగాహన సదస్సు శనివారం బయ్యారం మండల కేంద్రం శ్రీ కోదండ రామచంద్ర స్వామి కళ్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి,చదివి రైతులకు భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం- 2025 పై అవహన కల్పించారు, -జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత విప్లవాత్మకమైన పారదర్శకంగా వేగంగా ప్రతి భూ సమస్యలకు పరిష్కారం కోసం నూతన భూభారతి చట్టం ప్రవేశపెట్టిందని,రైతులకు నిరుపేదలకు ఎలాంటి భూ సమస్యల రాకుండా ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఉచిత న్యాయ సేవలు, సమస్య ఉన్నచోటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి భూ సమస్యను ఎమ్మార్వో స్థాయి నుండి రెవిన్యూ డివిజన్ అధికారి కలెక్టర్ తదితర స్థాయిల లో వారికి కేటాయించిన సమయాలలో భూ సమస్యను పరిష్కరించడం కోసం ఈ చట్టం ప్రత్యేకత అన్నారు.గత చట్టంలో రెవెన్యూ అధికారులకు ఎలాంటి సహాయం చేసే అధికారాలు లేక అనేకమంది సివిల్ కోర్టును ఆశ్రయించలేకపోయారు.ఇప్పుడు ఆ సమస్య లేదు అన్నారు.దరఖాస్తులను పరిశీలించి ఇరు వర్గాల వారికి నేరుగా నోటీసులు జారీ చేసి బహిరంగ విచారణ చేసి సమస్యను పరిష్కరించడం జరుగుతుంది అన్నారు,అప్పీల్ చేసే ఆప్షన్ ఈ నూతన చట్టంలో ఉందని అన్నారు.తద్వారా అన్యాయం జరిగిన రైతుకు న్యాయం జరిగేందుకు కృషి చేయొచ్చు అన్నారు.రానున్న రోజుల్లో గ్రామ పాలన అధికారి సర్వేయర్ల నియమించి క్షేత్రస్థాయిలో రెవెన్యూ రికార్డుల నిర్వహణ భద్రంగా ఉండటం జరుగుతుందని పారదర్శకంగా వేగంగా సేవల అందుతాయన్నారు.-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరి అభ్యున్నతి కోసం కృషి చేస్తూ దేశానికె ఆదర్శంగా నిలిచింది అన్నారు.గత ధరణి కాలంలో పేద రైతులు నిజమైన లబ్ధిదారులు అనేక ఇబ్బందులకు పడ్డారన్నారు. ప్రస్తుతం భూభారతి నూతన చట్టం ద్వారా రైతుకు నిజమైన లబ్ధిదారులకు వెంటనే క్షేత్రస్థాయిలో వారికి కేటాయించిన సమయాలలో సమస్య పరిష్కరించి భూమిని అప్పగించడం జరుగుతుందన్నారు.గతంలో సాదా బైనామా అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ రూల్స్ భూభారతి చట్టం ప్రకారం రికార్డుల నిర్వహణ చేయడం జరుగుతుంది అన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టి పేదవాడి కి కడుపునిండా అన్నం తినే విధంగా చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం,గ్యాస్ పంపిణీ,స్వయం సహాయక ఆర్థిక అభివృద్ధి, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగులైన యువతి యువకులకు ఉపాధి కల్పన భరోసా కల్పించడం జరుగుతుంది అన్నారు.రైతు రుణమాఫీ,రైతు భరోసా బోనస్,రైతు సంక్షేమం కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికా ప్రకారం ముందుకు సాగుతుందన్నారు, (6) గ్యారంటీలు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె .వీరబ్రహ్మచారి మాట్లాడుతూ గత ధరణి పోర్టల్ సమయంలో రెవెన్యూ అధికారులకు చిన్న సమస్యల పరిష్కారం అధికారం కూడా లేకుండా ఉండేదని పేద రైతులు సివిల్ కోర్టుకు పోలేక ఉండిపోయారని,ప్రస్తుతం భూభారతి చట్టం ద్వారా వారసత్వ భూముల పంపిణీ,గెట్టు పంచాయితీలు, తదితర భూ సమస్యలు లేకుండా క్షేత్రస్థాయిలో పరిష్కరించడం కోసం ఈ పోర్టల్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు,ఏజెన్సీ చట్టాలకు లోబడి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.ఈ రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల,ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి,ఏడీప ఏ.శ్రీనివాస్ రావు, డిపిఓ హరిప్రసాద్,స్థానిక తహసిల్దార్ బి.విజయ,ఎంపిడిఓ విజయలక్ష్మి,ఏఓ రాంజీ, పిఏసీఎస్సీ చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి,చంద్ర రెడ్డి,వెంకటపతి,వీరస్వామి,సంబంధిత అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల ఆలస్యం కావద్దు

ఓపీఎంఎస్ లో వెంటనే వివరాలు నమోదు చేయాలి

ధాన్యం అమ్మిన రైతుల ఖాతా లో నగదు జమ

స్వయం గా ఫోన్ చేసి తెలుసుకున్న కలెక్టర్

హర్షం వ్యక్తం చేసిన రైతు నర్సింగ రావు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



జనగామ అర్బన్, ఏప్రిల్ 26 ,మేజర్ న్యూస్ సూర్య: ధాన్యం కొనుగోళ్ల ఆలస్యం కావద్దని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. శనివారం జనగామ మండలంవడ్లకొండ, శామీర్ పేట్ లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. జిల్లా లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం అమ్మగా కొందరి రైతుల ఖాతా లో నగదు జమ అయినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగాజనగామ మండలం శామీర్ పేట కి చెందిన నర్సింగ్ రావు అనే రైతుకు కలెక్టర్ స్వయం గా ఫోన్ చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మినందుకు ఆ డబ్బులు అతి త్వరగా తన ఖాతా లో జమ అయినందుకు రైతు స్పందన ను అడిగి తెలుసుకున్నారు ఎప్పుడు ఈ సెంటర్ కి ధాన్యం తీసుకొచ్చారు , ఎప్పుడు అమ్మారు అని, నగదు ఎప్పుడు మీ ఖాతా లోకి జమ అయ్యాయి అని రైతు ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు . అందుకు రైతు స్పందించిఈ నెల 10 వ తేదిన శామీర్ పేట్ లోని ఐకేపీ సెంటర్ కి 30 కింటాళ్ల 80కిలోల ధాన్యం తెచ్చి , 12 వ తేదీన తాలు పట్టానని ,13 వ తేదీ న మొత్తం 77 బస్తా లకు కాంట అయినట్లు తెలిపారు .18 వ తేదీన తన ఖాతా లోకి 71 వేల రూపాయలు నగదు జమ అయ్యాయని.. ఇంత తొందరగా డబ్బులు పడినందుకు చాలా సంతోషం గా ఉందన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలో నే రైతులు ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని బయట దళారుల చేతిలో మోసపోవద్దని సూచించారు కార్యక్రమం లో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, ఆర్డీఓ గోపీరామ్, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు





## ఛాంబర్ లలో వసతులను పునరుద్ధరించండి

### బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే



వరంగల్ టౌన్, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ సూర్య: ప్రధాన కార్యాలయం లోని వివిధ విభాగాల ఛాంబర్ లలో దెబ్బతిన వివిధ వసతులను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని పాత భవనం లోగల వివిధ విభాగాల ఛాంబర్ లను కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరి శీలించి చేయాల్సిన ఏర్పాట్ల పై ఇంజనీరింగ్ అధికారులకు తగు సూచ నలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ కార్యాలయాల్లో దెబ్బతిన్న ఫ్లోరింగ్ మరుగుదొడ్లు నీటి సరఫరా ను పునరుద్ధరించడం దెబ్బతిన్న కుర్చీలు టేబుల్స్ స్థానం లో కొత్తవాటిని సమకూర్చడం ఎలక్ట్రికల్ సంబంధ సమస్యల ను పరిష్కరించడం అవసరమున్న ప్రాంతాల్లో కంప్యూటర్ ల ఏర్పాటు తదితర సమస్యలను గుర్తించి వెంట నే ఏర్పాటు చేసేలా చూడాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఈ ఈ రవికుమార్, డి ఈ లు రాజ్ కుమార్, కార్తీక్ రెడ్డి, జేఏఓ లు సరిత, జగదీశ్వరి సూపరిండెంట్ రావుల ఆనంద్, ఏఈ లు రాగి శ్రీకాంత్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత సంక్షోభం తథ్యం

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ సూర్య: టిఆర్ఎస్ రజతోత్సవ సభ అనంతరం టిఆర్ఎస్ పార్టీలో అంతర్గత సంక్షోభం తధ్యమని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ హంటర్ రోడ్ దీన్దయాల్ నగర్లోని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి, బీజేపీ హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతి రెడ్డి, బీజేపీ ఎస్సీ మోర్చా హనుమకొండ జిల్లా అధ్యక్షులు సంద్ర మధు, బీజేపీ వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్ కేశవరెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను మోసం చేసినందుకు కెసిఆర్ ముందు ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు. బిఆర్ఎస్ అంటేనే కుటుంబ పార్టీ అని, తెలంగాణ రాష్ట్ర సాధన ముధ్యమంలో ఎందరో బడుగు, బలహీనవర్గాలు , మేధావులు, కవులు కళాకారులు ముందు వరుసలో పని చేస్తే వారి కోసం బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో చేసింది ఏమిటని ప్రశ్నించారు. ఎంతసేపు మళ్లీ ఎట్లా అధికారం చెప్పటాలి అనే ఆలోచన తప్ప వేరే ఎం ఉందన్నారు. బిఆర్ఎస్ ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదు కాంగ్రెస్ పార్టీ కూడా ఇస్తామని ఇవ్వలేదన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తామని బిఆర్ఎస్ చేయలేదు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా చేయలేదన్నారు. బిఆర్ఎస్ చేసిన అవినీతి అక్రమాలను, లిక్కర్ కుంభకోణం, ఫోన్ ట్యాప్పింగ్, విద్యుత్ కొనుగోలు ,కాళేశ్వరం, ఈ – రేస్ వంటి వాటిలో ఇంకా విచారణ కొనసాగుతూనే ఉంద న్నారు. అనంతరం రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ మహానగరానికి ఎన్నో వాగ్దానాలు ఇచ్చి ఓరుగల్లు ప్రజలను మోసం చేసిన కెసిఆర్ ఎ ముఖం పెట్టుకొని ఓరుగల్లు కు వస్తున్నారని ప్రశ్నించారు. వరంగల్ మహానగరానికి ప్రతో సంవత్సరం 300 కోట్లిచ్చి అభివృద్ధి చేస్తామని చెప్పిన మాటలు ఏమైనాయని అన్నారు. 2016 మునిసిపల్ ఎన్నికలు దాటడానికి కుర్చేసుకొని డబల్ బెదురూమ్ ఇండ్లు కట్టించి ఇస్తా దావత్లు చేసుకుంటామన్న కేసీఆర్ ఏ ఒక్కరికి ఇవ్వలేదన్నారు.10 సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో ప్రజలకు అప్పుల కుప్పలు పెట్టారే తప్ప ఎం వెలగబెట్టారని అని ఈ సభ అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కేవలం జన్వాడ ఫార్మ్ హౌస్ పై డ్రోన్ ఎగురవేసినందుకే అరెస్ట్ చేసారు కనీసం నా కుమార్తె పెళ్లిలో పాల్గొనకుండా నన్ను జైలులో పెట్టారు అని కన్నీరు పెట్టారని మరి ఇప్పుడు కెసిఆర్ చేసిన కాళేశ్వరం అవినీతి రిపోర్ట్, ఉన్న ఫోన్ ట్యాప్పింగ్ నిర్ధారణ ఉన్న కెసిఆర్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వారు చేసిన అవినీతిలో ఏమైనా కమిషన్ ముట్టిందా.. దీనిలో ఉన్న మతలబు ఏంటో అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. ఒక్కపుడు బిఆర్ఎస్ పార్టీ పాలనలో ఒక ఫ్లెక్సీ కడితే కనీసం 24 గంటలు కూడా ఉంచకుండా తీసేసేవారు మరి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని చూస్తే నాలుగైదు రోజులు అవుతున్న అలాగే ఉండడం చేస్తుంటే వీరి మధ్యన ఉన్న దోస్తానా అర్ధం అవుతుందన్నారు. సమావేశంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## హనుమకొండకు చేరుకున్న పరకాల ప్రభభండ్లు

### స్వాగతం పలికిన చల్లా, దాస్యం



పరకాల ,ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ సూర్య: నేడు ఎల్కతుర్తిలో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు పరకాల నియోజకవర్గం గీసుగొండ , సంగెం మండలాల నుండి బయల్దేరి న ప్రభభండ్లు శనివారం సాయంత్రం హనుమకొండకు చేరుకున్న తరుణం లో మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్ ,చల్లా ధర్మారెడ్డి లు స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి కొబ్బరికాయలు కొట్టు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బండ్లను నడుపుతూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బిఆర్ఎస్ రజతోత్సవాన్ని ప్రజలు తమ ఇంటి పండుగల జరుపుకుంటున్నారని, నేడు జరగబోయే మహాసభకు మా పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా తరులు తున్నారని తెలిపారు. నేటి సభతో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.దేశ చరిత్రలో కనివిని ఎరుగని విధంగా బిఆర్ఎస్ సభ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# భూ భారతి సమగ్ర చట్టం

### ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ సూర్య: భూభారతి సమగ్ర చట్టమని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శనివారం జనగామ పట్టణం లోని గాయత్రి గార్డెన్ లో భూ భారతి చట్టం పైన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సు కు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా హాజరై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ను ప్రారంభించారు ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి చట్టం మీద రెవెన్యూ అధికారులకు, రైతులకు అవగాహన కల్పించారు ఆ తర్వాత కొందరు రైతులు తమ సమస్య ల పరిష్కారం గురించి కలెక్టర్ ని అడగగా భూ భారతి ద్వారా వారి వారి సమస్య లను ఎలా పరిష్కరించ వచ్చో కలెక్టర్ వివరించారు సందేహాల నివృత్తి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం సమగ్ర చట్టమన్నారు. దీని పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు ధరణి చట్టం లో అప్పీల్ వ్యవస్థ లేదని, కోర్ట్ లను ఆశ్రయించాల్సి వచ్చేదని కానీ భూ భారతి చట్టం లో ఉన్న అప్పీల్ వ్యవస్థ ద్వారా దాదాపు జిల్లా పరిధిలో నే సమస్యలు



పరిష్కారం అవుతాయన్నారు.ధరణి లో ప్రతీ దరఖాస్తు కలెక్టర్ ల వద్దకే వచ్చేదనికానీ భూభారతి ద్వారా తహసీల్దార్, ఆర్డీఓ వద్దే సమస్య లకు పరిష్కారం దొరుకుతుందన్నారుమే చివరి లోగ ప్రతీ గ్రామానికి రెవెన్యూ అధికారులు వచ్చి భూ సమస్య లపై ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరిస్తారన్నారు. స్వీకరణ అనంతరం విచారణ జరిపి భూ భారతి ద్వారా అట్టి సమస్య లను పరిష్కరిస్తారన్నారు .భూ భారతి చట్టం ద్వారా వారసత్వ భూముల విచారణ కి సంబందించిరిజిస్ట్రేషన్ డాక్యూమెంట్ లో ఆ భూమి వారికి ఎలా వచ్చిందో సంబంధిత వివరాలు,సర్వే మ్యాప్ పొందు పరచడం జరుగుతుందన్నారు తద్వార భవిష్యత్ లో ఎలాంటి సమస్య లు రావన్నారు. పాస్ బుక్ లో కూడా మ్యాప్ ఉంటుందని దీని ద్వారా భవిష్యత్ లో ఆ భూమి ని కొనాలన్న.. అమ్మాలన్న చాలా సులభమన్నారు త్వరలోగ్రామ పరిపాలన అధికారి గ్రామాలలో అందుబాటులో ఉంటారని వారి ద్వారా ప్రతీ భూ సమస్య తమ దృష్టి కి వస్తాయన్నారు.ఆన్లైన్ లోనే కాకుండా అఫ్ లైన్ లో కూడా రెవెన్యూ రికార్డ్ లను భద్ర పరుస్తాన్నారు. తెల్ల కాగీతం మీద భూమి కొని రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న సాద బైనామా దరఖాస్తు లకు భూ భారతి ద్వారా ఉపశమనం కలుగుతుందన్నారు వ్యవసాయేతర భూములకు ప్రాపర్టీ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు . దీని వల్ల వారు లోన్ పొందడం, మరెన్నో ప్రయోజనాలు చేకూరుతాయన్నారుసదస్సు లో ఆర్డీఓ గోపీరామ్, తహసీల్దార్ హుస్సేన్, రైతులు పాల్గొన్నారు

# సమ్మర్ కోచింగ్ క్యాంప్ క్రీడల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయండి

### బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే

### స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనుల పరిశీలన

వరంగల్ టౌన్ ,ఏప్రిల్ 26 ,మేజర్ న్యూస్ సూర్య: సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహణ లో భాగం గా క్రీడల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని ఇండోర్ స్టేడియం తో పాటు స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులను కమిషనర్ క్షేత్ర స్థాయి లో పర్యటించి సమర్ధవంతం గా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ మే 1 నుండి ప్రారంభమయ్యే సమ్మర్ కోచింగ్





క్యాంప్ ను సమర్ధవంతం గా నిర్వహించాలని క్రీడాకారుల కు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. 6 వివిధ రకాల క్రీడాంశాల్లో సుమారు నెలరోజుల పాటు శిక్షణ ఇవ్వనున్న నేపథ్యం లో అందుకు అవసరమైన క్రీడా సామాగ్రి తో పాటు ఏ అవసరాలు ఉన్నాయో గుర్తించి కనీస మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలని పేర్కొన్నారు. అనంతరం ఇదే ఆవరణలో నూతనం గా నిర్మిస్తున్న స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించి పనుల్ని యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేసి సాధ్యమైనంత తొందరగా అందుబాటులోకి తేవాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో ఈఈ లు రవి కుమార్, మాధవి లత, డి ఈ లు కార్తీక్ రెడ్డి, రాజ్ కుమార్, ఏ ఈ లు రాగి శ్రీకాంత్, నరేష్, స్టేడియం సిబ్బంది భారత్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంపై రైతులు, ప్రజలు అవగాహనను పెంపొందించుకోవాలి

### భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి చట్టం

### భూభారతి చట్టంతో రైతు కష్టాలు దూరం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

ఆత్మకూరు, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ సూర్య: భూభారతి చట్టంపై రైతులు ప్రజలు అవగాహనను పెంపొందించుకోవాలని, భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి చట్టమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ప్రజాపాలన ప్రగతి బాట భూభారతి చట్టం, భూ పోర్టల్ పై నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య , అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సదస్సుకు హాజరైన రైతులకు భూ భారతి చట్టం-విది విధానాలను అధికారులకు వివరించారు. రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్ధమయ్యేలా అధికారులు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా రైతులు ఎన్నో రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని, ధరణి అనేది రైతుల పాలిట శాపంలా దాపురించిందన్నారు. ధరణి వచ్చిన తర్వాత ఏదైనా పొరపాటును సవరించడానికి కూడా ఏ స్థాయిలోనూ స్పష్టత లేకపోవడంతో పాటు అధికారాలు లేవన్నారు. రైతులకు సంపూర్ణమైన హక్కును కల్పించే విధంగా కొత్త చట్టం ద్వారా కృషి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





ఇచ్చిన హామీ మేరకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల భూ సమస్యలను పరిష్కరిస్తుందని, రైతులు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించేందుకు చట్ట బద్ధమైన భూభారతి చట్టాన్ని తీసుకు వచ్చిందన్నారు. గతంలో భూమీ సమగ్ర సర్వేను తీసుకు వచ్చి పూర్తి చేయలేకపోయారని దీంతో రైతుల సమస్యలు అలాగే ఉండిపోయాయని పేర్కొన్నారు. ఏ చట్టం చేసిన ప్రజల అభివృద్ధి సంక్షేమం ఆధారంగా ఉండాలని, ఈ నెల 30వ తేదీ నాటికి పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన నాలుగు మండలాల్లో పూర్తి చేసి,తర్వాత మే 1 నుండి 15వ తేదీ వరకు ప్రతి జిల్లాలో ఒక మండలానికి భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. జూన్ 2వ తేదీ నుండి గ్రామాలలో సమగ్ర సర్వే నిర్వహించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించనున్నట్లు తెలిపారు. హనుమకొండ జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ కింద నడికూడ మండలాన్ని ఎంపిక చేస్తామన్నారు. ఆర్డీవో స్థాయిలోనే 90 శాతం వరకు భూ సమస్యల అసలు పరిష్కారం అవుతాయి అన్నారు. గ్రామాలలో సర్వే పూర్తి అయిన తర్వాత సంబంధిత రైతుల వివరాలతో కూడిన(ఫ్లెక్సీల) రూపంలో ప్రదర్శించనున్నట్లు చెప్పారు.భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టంపై రైతులు,ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడారు. కార్యక్రమంలో రైతులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## హరీష్ రావుకు యమ క్రేజీ

### బ్రహ్మ రథం పట్టిన బీఆర్ఎస్ శ్రేణులు

హనుమకొండ, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్, గతంలో ఉమ్మడి జిల్లాలో నిర్వహించిన సభ లకు అన్ని తానై ముందుండి నడిపిన ట్రబుల్ షూటర్ హరిష్ రావుకు శనివారం ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ శ్రేణులు, పార్టీ అభిమానులు బ్రహ్మరథం పట్టారు. శనివారం ఎల్కతుర్తి లో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సస భ ఏర్పాట్లను పరిశీలించడానికి ఎల్కతుర్తి కి హరిష్ రావు రాగా హరీష్ రావు అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు బ్రహ్మరథం పట్టారు. ఆవిర్భావ సభ ఏర్పాట్ల పై హరీష్ రావు మొదట వచ్చి నేతలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఏర్పాట్ల పై దూరంగా ఉన్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అయినాయి. హరీష్ రావు ఏర్పాట్ల పై ఎందుకు దూరంగా ఉంటున్నాడనే ప్రశ్నలుబీఆర్ఎస్ శ్రేణులలో, హరీష్ రావు అభిమానులలో వ్యక్తం అయినాయి. కేవల ఆవిర్భావ సభ ఏర్పాట్లలో ఆయన మార్క్ ఉండకూడదని కొందరు ప్రయత్నం వల్ల ఆయన దూరంగా ఉన్నారనే ఆరోపణలు వ్యక్తం అయినాయి. గతంలో జిల్లాలో నిర్వహించిన సభకు అన్ని తానై ముందుండి నడిపిన ట్రబుల్ షూటర గా ఆయనకు పేరు ఉంది. ఈ నేపథ్యంలో ఏర్పాట్ల లో దూరంగా ఉండడం పార్టీలో, ఆయన అభిమానులలో చర్చనీయాంశంగా మారింది. వారి అంచనాలు పట్ట పంచలు చేస్తూ ఆయన శనివారం ఎల్కతుర్తి కి వచ్చి ఏర్పాట్లు పరిశీల చేస్తున్న సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు, ఆయన అభిమానులు బ్రహ్మరథం పట్టారు.



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల విచరణ సర్వే నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలి

### ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ పొడిగించిన ప్రక్రియను వేగవంతం చెయ్యాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26,మేజర్ న్యూస్ (సూర్య): ఇందిరమ్మ ఇండ్ల సర్వే, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు.శనివారం సాయంత్రం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల మండలాల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్



కమిషనర్లు, హౌసింగ్ సంబంధిత అధికారులు,అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి లతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కలను నేరవేరుస్తోందని పేర్కొన్నారు. మోడల్ హౌస్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను



త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అలాగే బేస్మెంట్ కట్టడం పూర్తైన వాటికి సంబంధించి ఇంటి బేస్మెంట్ చిత్రాలను తీసి యాప్ లో నమోదు చేయాలని, తదుపరి నిర్మాణానికి రూ. లక్ష మంజూరు చేయాలని తెలిపారు.క్షేత్ర స్థాయిలో సర్వే పక్కా సమాచారం సేకరించాలని, అర్హులైన లబ్ధిదారులు లిస్ట్ సిద్ధం చేయాలని సూచించారు.వెరిఫికేషన్ ఫామ్ ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా పక్కా సమాచారం వ్రాయాలని అన్నారు.ఇందిరమ్మ కమిటీ ప్రకారం కేటాయించిన జాబితా కచ్చితంగా క్రాస్ చెక్ చేసుకోవాలని సూచించారు.క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వేను ప్రత్యేక



అధికారులు సూపర్వైజ్ చెయ్యాలని ప్రతీ రోజూ నివేదికలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా దరఖాస్తులను పరిశీలించి, యూనిట్స్ ప్రకారం వేరు వేరు గా సిద్ధం చేయాలని సూచించారు.ఎల్ఆర్ఎస్ క్రమబద్దీకరణ పొడిగించిన ప్రక్రియను వేగవంతం చేయాలనీ ఫీజు చెల్లించిన వారికి ప్రోసిడింగ్ కాపీలు మంజూరు చేయాలని, మిగిలిన వారికి స్వయంగా ఫోన్, చేసి పొడిగించిన ఎల్ఆర్ఎస్ పథకం సబ్సిడీని వినియోగించుకోనేల చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ పురుషోత్తం, గృహ నిర్మాణ పీడీ రాజయ్య, డీఆర్డిఓ పిడి మధుసూదన్ రాజు, డీసీఓ వెంకటేశ్వర్లు,బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, మండలాల ప్రత్యేక్య అధికారులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంపై రైతులు, ప్రజలు అవగాహనను పెంపొందించుకోవాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



దామెర, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ సూర్య: భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంపై రైతులు, ప్రజలు అవగాహన పెంచుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సును అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా రైతులు ఎన్నో రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ధరణి అనేది రైతుల పాలిట శాపంలా దాపురించిందన్నారు. ధరణి వచ్చిన తర్వాత ఏదైనా పొరపాటును సవరించడానికి కూడా ఏ స్థాయిలోనూ స్పష్టత లేకపోవడంతో పాటు అధికారాలు లేవన్నారు. రైతులకు తమ భూమిపై సంపూర్ణ హక్కులు ఉన్నా రికార్డు వద్దకు వచ్చేసరికి ఇబ్బందికరమైన పరిస్థితులు వస్తున్న దృష్ట్యా ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ధరణిని అధికారంలోకి వచ్చాక తీసేస్తామని హామీ ఇచ్చారని ఉన్నారు. రైతులకు సంపూర్ణమైన హక్కును కల్పించే విధంగా కొత్త చట్టం ద్వారా కృషి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. కొన్ని భూములు ధరణిలో కనబడకుండా పోయాయని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం రైతుల భూ సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. రైతులు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించేందుకు చట్ట బద్ధమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. గతంలో భూమీ సమగ్ర సర్వేను తీసుకువచ్చి పూర్తి చేయలేకపోయారని దీంతో రైతుల సమస్యలు అలాగే ఉండిపోయాయని అన్నారు. కానీ తమ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి మార్పు చేర్పులే కాకుండా, ఇంకా ఏవైనా కొత్త సమస్యలు ఎదురైనట్లయితే వాటికి కూడా పరిష్కారం చూపించాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో ని నాలుగు మండలాలలో పైలట్ ప్రాజెక్టు కింద పూర్తిస్థాయిలో సర్వే చేస్తూ వచ్చిన దరఖాస్తులను పరిశీలించి భూభారతి చట్టం ద్వారా సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు.భూభారతిలో ఏవైనా అంశాలు లేనట్లయితే వాటిని కూడా గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. ఏ చట్టం చేసిన ప్రజల అభివృద్ధి సంక్షేమం ఆధారంగా ఉండాలన్నారు. ఈ నెల 30వ తేదీ నాటికి పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన నాలుగు మండలాల్లో పూర్తి చేసిన తర్వాత మే 1 నుండి 15వ తేదీ వరకు ప్రతి జిల్లాలో ఒక మండలానికి భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. జూన్ రెండవ తేదీ నుండి గ్రామాలలో సమగ్ర సర్వే నిర్వహించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. ఆర్డీవో స్థాయిలోనే 90 శాతం వరకు భూ సమస్యల అసలు పరిష్కారం అవుతాయని తెలిపారు. గ్రామాలలో సర్వే పూర్తి అయిన తర్వాత సంబంధిత రైతుల వివరాలతో కూడిన జాబితా ప్రదర్శించనున్నట్లు చెప్పారు. సమస్యలు ఉన్న వారు అధికారులను కలిసి పరిష్కరించుకోవాలన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టంపై రైతులు ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ధరణిలో కొన్ని భూ సమస్యలను పరిష్కరించుకునే అవకాశం లేకపోయిందని అన్నారు. భూ సమస్యలను చట్టం ద్వారా పరిష్కరించుకునే అవకాశాన్ని కల్పించిం దన్నారు. 2020లో జిల్లాలో సాదా బైనామా దరఖాస్తులు 40 వేల వరకు పెండింగ్ లో ఉన్నాయని , కోర్టులో స్టే ఉన్నందువల్ల, ముందున్న చట్టం వల్ల వాటిని పరిష్కరించలేకపోయినట్లు తెలిపారు. కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకు.వచ్చిన భూభారతి చట్టంలోని సెక్షన్ 6 కింద సాదా బైనమా దరఖాస్తులను పరిష్కరించే అవకాశం లభించిందన్నారు. దరఖా స్తులపై విచారణ జరిపించి పట్టాదారు పాస్ పుస్తకాలను ఇప్పించే అవకాశం ఉంద న్నారు. రికార్డుల్లో చోటు చేసుకున్న పొరపాట్లను సరిదిద్దేందుకు సెక్షన్ 4 ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. భూభారతి చట్టం లో అప్పీలు వ్యవస్థ అనే కీలకమైన అంశం ఉందన్నారు. భూభారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ ఉన్నందున 90 శాతం వరకు భూ సమస్యలు జిల్లా స్థాయిలో పరిష్కారం అవుతాయని అన్నారు. హక్కు ఉన్న ప్రతి పట్టాదారు కు పాస్ పుస్తకం కల్పించి భూ వివాదాలన్నీ పరిష్కరించుకునేందుకు చట్టంలో ఉందన్నారు. రా నున్న కొద్దీ రోజుల్లో భూభారతి పోర్టల్ లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. అవగాహన సదస్సులో ముందుగా రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టంలోని అంశాలను పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా, చట్టంలోని మార్గదర్శకాలను పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ రైతులకు, ప్రజలకు చదివి వినిపించారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు భూ సమస్యలను తెలియజేయగా ఆర్డిఓ, అధికారులు భూభారతి చట్టం ద్వారా వాటికి లభించే పరిష్కారం మార్గాలు వివరించారు. సదస్సులో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఎంపీడీవో కల్పన, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు తదితరు పాల్గొన్నారు.





### రామప్ప ఆలయాన్ని సందర్శించిన

## మిస్ ఇండియా నందిని గుప్తా



వెంకటాపూర్ (రామప్ప) ఏప్రిల్ 26 (మేజర్ న్యూస్ సూర్య): మిస్ వరల్ పోటీలు జరుగుతున్న నేపథ్యంలో శనివారం మిస్ ఇండియా నందిని గుప్తా ప్రఖ్యాతి గాంచిన రామప్ప దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ గైడ్ విజయ్ ఆలయ విశిష్టతను నందిని గుప్తాకు వివరించారు. ఆలయ ప్రధాన అర్చకులు నందిని గుప్తాతో ప్రత్యేక పూజలు చేయించారు. కాగా ఆలయ నిర్మాణ విశిష్టత తెలుసుకున్న నందిని గుప్తా ఆలయ నిర్మాణ శైలికి మంత్రముగ్ధురాలయింది. కాకతీయుల శిల్పకళ నైపుణ్యానికి, ముందు చూపుకు రామప్ప ఆలయం ప్రత్యక్ష ఉదాహరణ అని భవిష్యత్ తరాలకు రామప్ప ఆలయం గొప్ప వరమని ఈ సందర్భంగా నందిని గుప్తా అన్నారు.





# ఆపదలో ఆసరాగా ఉంటున్న మాజీ కౌన్సిలర్ పూర్ణ చారి

## కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు



పరకాల ,ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మున్సిపాలిటీ 9వ వార్డులో నిరు పేద కుటుంబానికి చెందిన గుమలాపురం సారయ్య అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న స్థానిక 9 వ వార్డు మాజీ కౌన్సిలర్, బిజెపి ఓబీసీ మోర్చా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి పూర్ణ చారి శనివారం వారి ఇంటికి వెళ్లి 50 కిలోల బియ్యం, నిత్యవసర వస్తువులతో పాటు ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన వార్డు ప్రజలు కష్టాల్లో ఉంటే వెంటనే ఆదుకునే ఆపద్బాంధవుడు 9వ వార్డు కౌన్సిలర్ పూర్ణ చారి అని కాలనీవాసులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మృతుడు సారయ్య భార్య మరియమ్మ, కుమారులు గుమలాపురం, వీరాస్వామి, రవితేజ, కడారి నాని, లక్ష్మి, ఈశ్వరమ్మ, రాజేశ్వరి, సీత, వార్డు ప్రముఖులు మార్త బిక్షపతి, దార్న నారాయణదాసు, దాసరి వెంకన్న, సంఘ నరేష్, బూర వెంకటేశ్వర్లు, వావిలాల రాజయ్య, సామల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా బీసీ ని ప్రకటించాలి

### బిసి సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జీ విజయగిరి సమ్మయ్య



మల్హార్ ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ సూర్య : బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా బీసీ ని ప్రకటించాలని బిసి సంక్షేమ సంఘం భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి విజయగిరి సమ్మయ్య నాయి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలు అధికారం ఉండి బీసీలను అరగదొక్కిందని అన్నారు. 33% ఉన్న రిజర్వేషన్లు 23 శాతానికి తగ్గించారని బీసీలను మోసం చేసిన పార్టీ రేపు జరిగే పార్టీ ప్లీనరీ సమావేశంలో 2028లో జరిగే ఎలక్షన్లో బీసీ ముఖ్యమంత్రిపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలని అన్నారు. ఎస్సీ ముఖ్యమంత్రి అని ప్రకటించి దళితులను మోసం చేశారని అలాగే బీసీలను మోసం చేస్తే బీసీ సంఘాలు బీసీ కుల సంఘాలు అందరూ ఒకటే బిఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెపుతామని హెచ్చరించారు.బిఆర్ఎస్ పార్టీ స్థాపించిన నుండీ ఇప్పటివరకు అగ్రకులాలో ఉందని రేపు జరిగే పార్టీ సమావేశంలో స్థానిక సంస్థలో 42 శాతం ఇస్తానని స్పష్టమైన వైఖరి ప్రకటించాలి కాంగ్రెస్ పార్టీ జనగణలో కులగన చేసి స్థానిక సంస్థలో 42 శాతం రిజర్వేషన్ ఇస్తానని స్పష్టమైన వైఖరి ప్రకటించిందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బీసీనీ నియమించారని తెలిపారు.

## జాన్ పాక లో ఎక్సైజ్ దాడులు



గీసుకొండ ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ (సూర్య)పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం జాన్ పాక లో గుడుంబా అమ్ముతున్న గంద్రకోట విజయ,తేజవత్ సునీతను అరెస్ట్ చేసి వారివద్దనుండి (25) లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు సీఐ పి.తాతాజీ తెలిపారు.గుడుంబా తయారీకై నిల్వ ఉంచిన (300) లీటర్ల చెక్కెర పానకం ను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు.ఈ దాడులలో ఎస్.ఐ వై.జ్యోతి,సిబ్బంది శ్రీనివాస్,రవీందర్, విజయ్ కుమార్,పృథ్వి,శ్రీనాథ్, ప్రశాంత్,సుమన్ పాల్గొన్నారు.

# న్యాయ సంబంధిత విధుల్లో నిర్లక్ష్యం తగదు

## కోర్టు డ్యూటీ, కోర్టు లైజనింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎస్పీ డాక్టర్ శబరిష్.పి



ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 26 (మేజర్ న్యూస్): న్యాయ సంబంధిత విధుల్లో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ సుచించారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు కోర్టు డ్యూటీ, కోర్ట్ లైజనింగ్ అధికారులతో ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ న్యాయ సంబంధిత విధుల్లో నిర్లక్ష్యం అంగీకరించదగినది కాదని, ప్రతి కేసు విచారణలో చార్జీట్లను నిర్దేశిత కాల వ్యవధిలో న్యాయ స్థానాలకు సమర్పించాల్సిన అవసరం ఉందని అధికారులను ఆదేశించారు. కోర్టు విచారణకు సంబంధించి సాక్షుల హాజరును నిర్ధారించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిందిగా స్పష్టం చేశారు. ప్రతి కేసులో సాక్షులకు విధిగా సమన్లు అందచేసి కోర్టు కి హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయాన్ని మెరుగుపరచి కేసుల పరిష్కార వేగాన్ని పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. న్యాయస్థానాల్లో పోలీసు వ్యవస్థపై విశ్వాసం నిలబెట్టాలంటే ప్రతి అధికారి తన విధులను నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. వారంట్లను అమలు చేసి అనుమానితులను, నేరస్థులను కోర్టుకు హాజరు పరచే సమయంలో వారిని సురక్షితంగా, సమయానికి న్యాయస్థానాలకు తరలించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కోర్టు డ్యూటీలలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠినంగా వ్యవహరించబడుతుందని హెచ్చరించారు. కోర్టు డ్యూటీల నిర్వహణలో పటిష్టత తీసుకురావాలని, బాధితులకు న్యాయం జరిగేలాగా చేయడమే పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పీ కిషోర్ కుమార్, డిసిఆర్బి ఎస్సై లు జగదీష్, ఐటీ సెల్ సిబ్బంది రాజేంద్రప్రసాద్, సంధ్య , కోర్టుల లైసన్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు, ట్రైనింగ్ ఎస్ఐ లు పాల్గొన్నారు.





# ఆయిల్ ఫామ్ సాగుతో అద్భుతమైన ప్రయోజనాలు



## ఉద్యానవన శాఖాధికారి శ్రీకాంత్

గోవిందరావుపేట, ఏప్రిల్ 26 (మేజర్ న్యూస్ సూర్య) :ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అద్భుతమైన ప్రయోజనాలు చేకూరుతాయని ఉద్యానవన శాఖ అధికారి శ్రీకాంత్ అన్నారు. శనివారం మండలంలోని రంగాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో కేఎన్ బయోసైన్స్ స్థానిక ఫీల్ అధికారి లింగాల సురేష్ ఆయిల్ ఫామ్ సాగు పై రైతు అవగాహన సదస్సు ఏర్పాటు చేయగా ములుగు ఉద్యానవన శాఖ అధికారి శ్రీకాంత్ హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతాల్లో సాంప్రదాయంగా సాగు చేస్తున్న పంటలతో పోలిస్తే ఆయిల్ ఫామ్ సాగు అనేది ఉత్తమమైనదని రైతుకు మంచి లాభదాయకమైన పంట అన్నారు. సాగు విధానంతో పాటు పెట్టుబడి,రాబడి గురించి రైతులకు సవివరంగా వివరించారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆయిల్ ఫామ్ రైతులకు ప్రోత్సాహం అందిస్తున్నందున సద్వినియోగపరచుకోవాలన్నారు నీటి సమస్య ఉందని సహాయం అందిస్తే ఎక్కువ ఎకరాల్లో సాగు చేసేందుకు తాము సిద్ధమని తెలుపగా జిల్లా అధికారులకు విషయం తెలియజేస్తానన్నారు. కంపెనీ ప్రతినిధి గుగులోతు నవీన్ మాట్లాడుతూ ఆసక్తి ఉన్న రైతులు పొలం పట్టా తో పాటు బ్యాంకు పాసుబుక్కు, ఆధార్ జిరాక్స్ లు స్థానిక ప్రతినిధి సురేష్ కి అందచేయాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక రైతులు పాల్గొన్నారు

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి

# భూ భారతి నూతన చట్టం

### రైతులకు అవగాహన కల్పించేందుకు సదస్సులు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### మల్హర్, మహా ముత్తారం మండలాల్లో అవగాహన సదస్సులు




భూపాలపల్లి సూర్య ప్రతినిధి (మహా ముత్తారం) ఏప్రిల్ 26 మేజర్ న్యూస్:సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి నూతన చట్టం ఎంతో ఉపయోగపడుతుందనిజిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం మల్హర్ మండలం కొయ్యూరు రైతువేదికలో మహా ముత్తారం మండలం బోర్ల గూడెం లో నిర్వహించిన భూ భారతి నూతన రెవెన్యూ చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా చట్టం ప్రాధాన్యతలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల హక్కులు కల్పనకు భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్లో అనేక సమస్యలకు పరిష్కారం కాకుండా పెండింగ్ ఉన్నాయని, కానీ అలాంటి అన్ని సమస్యలు భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించబడతాయని అన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీసేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ లో ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్ పై ప్రత్యేక దృష్టిసారించారన్నారు. ప్రతి ఏడాది డిసెంబర్ 31న భూ భారతి చట్టంలోని నిబంధనల ప్రకారం భూ రికార్డులను అప్డేట్ చేస్తామన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధా రంగానే బ్యాంకర్లు రుణాలు అందచేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదాబైనామాకు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ సమగ్రమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. మే నెలలో మన జిల్లా నుండి ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకోనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసిల్దార్ లు రవికుమార్, అనిల్, ఎంపీడీఓ శ్రీనివాస్ సింగిల్ విండో చైర్మన్ మొండయ్య మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.





# రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ ధ్యేయం

### ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్

### పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితెల రాజయ్య



మల్హర్, ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ సూర్య : రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బడితెల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ జిల్లా అధ్యక్షులు దండు రమేష్, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు అన్నారు. ఏఐసిసి, టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు ఐటీ పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో జై బాపు-జై భీమ్-జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని ఇప్పలపల్లి, కొయ్యూరు గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు బడితెల రాజయ్య ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి దేశంలో అధికారం చేపట్టాక ఈ మధ్యకాలంలో మహాత్మా గాంధీని బాబాసాహెబ్ అంబేద్కర్ ను రాజ్యాంగాన్ని అవహేళనగా మాట్లాడుతూ పైశాచిక ఆనందం పొందుతున్న మతతత్వ బిజెపి పార్టీ ఆర్ఎస్ఎస్ ను దేశం నుంచి తరిమికొట్టేందుకు ప్రజలంత సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. స్వతంత్ర భారతదేశంలో స్వతంత్ర పోరాటంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను,దేశ అభివృద్ధికి వారేసిన పునాదులను ఈ దేశ ప్రజలు ఎన్నటికీ మరిచిపోయిన, స్వతంత్ర పోరాటంలో ఈ దేశానికి పునాదులు వేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల పోరాటమే ఉంది తప్ప ఈమ బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకుల ఎవరి పాత్ర లేదని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జంపయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు కొండా రాజమ్మ, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సహేందర్, యూత్ నాయకులు మండల రాహుల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్న మల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ శ్రావణ్ మాజీ సర్పంచ్ ఇరుక్కు పోశయ్య, మహిళా జనరల్ సెక్రెటరీ తేప్పల రజిత, నాయకులు వేల్పుల రవి. చల్ల మల్లయ్య. చిన్న రాజయ్య, మాజీ ఉపసర్పంచ్ మమత. గడ్డం ప్రేమ్ కుమార్, వేల్పుల మహేందర్, కావాటి రమేష్, రామ్, పెరుమళ్ళ మల్లేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేడు నిర్వహించే మెగా జాబ్ మేళాకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలి**

**కార్యక్రమానికి హాజరుకానున్న మంత్రి శ్రీధర్ బాబు ఎంపీ కడియం కావ్య**

**విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 26 మేజర్ న్యూస్: భూపాలపల్లిలో నేడు ఆదివారం పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో జరిగే మెగా జాబ్ మేళా కార్యక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, ఈ జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యతో పాటు పలువురు ఎమ్మెల్యేలు రానున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టాస్క్ ప్రతినిధి ప్రదీప్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి మెగా జాబ్ మేళా కార్యక్రమానికి వచ్చే అభ్యర్థులకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ మహోన్నత కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. నిరుద్యోగులు గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి చేరుకునేలా పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడీ టీచర్లు, ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారి కోసం ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్ కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా, ఈ జాబ్ మేళా కార్యక్రమం నిరంతర ప్రక్రియని, ప్రతీ ఆరు నెలలకొకసారి జాబ్ మేళాను భూపాలపల్లిలో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. జాబ్ మేళా కార్యక్రమానికి వచ్చే అభ్యర్థులు మొత్తం ఐదు సెట్లతో కూడిన విద్యార్హత సర్టిఫికెట్లతో రావాలని, ఎంపికైన అభ్యర్థులకు వివిధ కంపెనీలో నెలకు రూ.15 వేల నుండి రూ.50 వేల వరకు వేతనం పొందవచ్చని టాస్క్ ప్రతినిధి ప్రదీప్ రెడ్డి తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వెంట పలువురు పట్టణ కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

---

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే

# ధాన్యం విక్రయించాలి

**కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**మండలంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర**



గణపురం, రూరల్ ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని అన్ని కొనుగోలుకేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించి ఇబ్బందులు లేకుండా చూడాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారంమండలంలోని బస్వరాజుపల్లి, పరశురాంపల్లి, ధర్మారావుపేట, నగరంపల్లి, మైలారం, లక్ష్మారెడ్డిపల్లి గ్రామాలల్లో పీఏసీఎస్, ఐకేపీ, ఓడిసిఎంఎస్, మ్యాక్స్ సొసైటీ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారబించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పిఏసిఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి చోటేమియా డిసిఒ వాల్య నాయక్ , తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్ ,అగ్రికల్చర్ ఏవో ఐలయ్య, పిఏసిఎస్, డైరెక్టర్స్ సధాకర్ రావు పూజారి రాజేందర్ గౌడ్ నామాల రమేష్ మాజీ ముత్యాల రాజయ్య మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నియర్ నాయకులు కొడారి బాబు చింతి రెడ్డి సమ్మిరెడ్డి మాజీ చైర్మన్లు ప్రజాప్రతినిధులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



---

## ఉగ్రదాడిని ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలి

**ఎస్సీ ఎస్టీ మైనార్టీ బహుజన సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ**

**మృతులకు ఘన నివాళి**



గణపురం,రూరల్ ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ సూర్య:ఉగ్రదాడిని ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని ఎస్సీ ఎస్టీ మైనార్టీ బహుజన సంఘాల ఆధ్వర్యంలో శనివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మృతులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శివశంకర్ గౌడ్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఎస్సీ ఎస్టీ స్టేట్ వైస్ చైర్మన్ దూడపాక శంకర్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బోనాల రాజమౌళి అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్, కసిరెడ్డి వెంకటరామిరెడ్డి ఇమ్మడి వెంకటేశ్వర్లు దూడపాక దుర్గయ్య దూడపాక అఖిల్ చిలువేరు ఉదయాకర్ పోశాల మహేష్ మూల రఘు తిక్క రాధాకృష్ణ రత్నం కృష్ణ శనిగరపు ఆనందం శ్రీకాంత్ ఎస్ కే యూసఫ్ శ్రీనివాస్ రామకృష్ణ కొమురయ్య సామెల్ సంపత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్వామి వారిని దర్శించుకున్న భద్రాచలం అడిషనల్ కలెక్టర్



మంగపేట, ఏప్రిల్ 26, సూర్య(మేజర్ న్యూస్): మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి వారిని శనివారం భద్రాచలం అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ కు మరియు ఆయన కుటుంబ సభ్యులను పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శేష వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా స్వామి వారి మరియు ఆలయ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాజ్యోతీబాపూలే డిగ్రీ ధరఖాస్తులకు ఆహ్వానం

ములుగు రూరల్, ఏప్రిల్ 26 ( మేజర్ న్యూస్ సూర్య) : మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాల ములుగు 2025--26 విద్యా సంవత్సరానికి విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ సి.హెచ్. సునీత ప్రకటనలో తెలిపారు. ములుగుకు చెందిన మహిళా డిగ్రీ కళాశాల ప్రస్తుతము కాజీపేట మండలంలోని సోమిడిలో కొనసాగుతున్నదని, ఈ కళాశాలలో అడ్మిషన్ పొందడానికి ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ఏప్రిల్ 23 నుండి మే 5వ తేదీ వరకు ఆన్ లైన్లో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎం జె పి డిగ్రీ కళాశాల సోమిడిలో విద్యార్థుల కోసం హెల్ప్ డెస్క్ ప్రారంభించడం జరిగిందని, పూర్తి వివరాలకోసం 9491685294 నెంబర్ ను సంప్రదించాలని ప్రిన్సిపల్ సునీత పేర్కొన్నారు.

## దసరా పండుగ చీరలను పంపిణీ చేయాలి


### -రాజమల్ల సుకుమార్



మంగపేట, ఏప్రిల్ 26, సూర్య(మేజర్ న్యూస్):పండుగకు రెండు రోజుల ముందు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలకు వచ్చిన దసరా చీరలను నాటి నుంచి నేటి వరకు పంపిణీ చేయకుండా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో భద్రపరచడం జరిగిందని తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి దసరా చీరలను పంపిణీ చేయాలని తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షులు మరియు జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ అండ మానిటరింగ్ మాజీ జిల్లా సభ్యులు రాజమల్ల సుకుమార్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. లక్షల రూపాయలు వెచ్చించి చీరలను కొనుగోలు చేసిన ప్రభుత్వం దసరా నుంచి నేటి వరకు ఎందుకు పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందో అర్థం కావడం లేదని అన్నారు. తక్షణమే చీరలను పంపిణీ చేయాలని లేకపోతే లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన చీరలు పాడైపోయే అవకాశం ఉన్నదని అన్నారు.

# మత్స్యకారుల హక్కులకై ఐక్యంగా ఉద్యమించాలి

## మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు అన్నెబోయిన బిక్షపతి



### ఉచిత చేప పిల్లలకు బదులుగా సొసైటీలకు నగదు జమ చేయాలి

### జఫర్గడ్ మండల కేంద్రంలో చేపల మార్కెట్ ను నిర్మించాలి

జఫర్ గడ్, ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ సూర్య: మత్స్యకారుల హక్కులకై ముఖ్యంగా ఉద్యమించాలని మండల మత్స్యకారుల సంఘం అధ్యక్షులు అన్నెబోయిన బిక్షపతి,తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్, అన్నారు. శనివారం మండల కేంద్రంలో పెద్దమ్మ దేవాలయ ప్రాంగణంలో మండలంలో ఉన్న అన్ని మత్స్యకార సొసైటీ సభ్యులచే మండల సదస్సు నాయిని రామస్వామి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వారు మాట్లాడుతూ మత్స్యకారులంతా తమ సమస్యల కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు గ్రామాలలో మత్స్యకారులు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యల కోసం ప్రభుత్వాలు ప్రత్యేక రుణాలు మంజూరు చేయాలని కోరారు మత్స్యకారులంతా చైతన్యమంతమై రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు కేంద్ర ప్రభుత్వం ఎన్సీడీసీల ద్వారా సొసైటీలకు రుణాలు అందించాలని కోరారు బీసీ కులగణనతో మత్స్యకారులకు మేలు చేకూరుస్తుందని అన్నారు ఇంకా గ్రామాలలో చదువుకున్న యువత ముందుకు రావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత చేప పిల్లల పథకం మత్స్యకారులకు నిరుపయోగంగా మారుతుందని 30% సిడ్ కూడా అందడం లేదని అన్నారు దానికి బదులు :సొసైటీలకు నగదు చెక్కులు అందజేయాలని డిమాండ్ చేశారు చేపల ఉత్పత్తి చేస్తున్న మత్స్యకారులకు మార్కెట్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని జఫర్గడ్ :మండల కేంద్రంలో అధునాతన చేపల మార్కెట్ ను నిర్మించాలని కోరారు వీటితోపాటు సదస్సులో పలు డిమాండ్లను సదస్సు తీర్మానం చేసిందని అన్నారు :అర్హులైన వారికి రాజీవ్ యువ వికాసం వర్తింపజేసి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని :ప్రతి మహిళా



సొసైటీకి 90% సబ్సిడీతో 20 లక్షల రుణం అందించాలని :ప్రమాదం జరిగి మరణించిన మత్స్యకారులకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ప్రతి సొసైటీ సభ్యుడికి 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని :మండలంలో ఉన్న చెరువులు కుంటలను దేవాదుల నీటితో నింపాలని :50 సంవత్సరాలు దాటిన మత్స్యకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని :ఎన్సీడీసీ ద్వారా సొసైటీ సభ్యులకు మోటారు వాహనాలు మరియు రుణాలు మంజూరు చేయాలని తదితర తీర్మానాలను సదస్సు ఆమోదించిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మత్స్య కార్మిక సంఘం నాయకులు చౌనబోయిన సోమనరసయ్య పాక నరసయ్య చిక్కుడు రామచంద్రు సింగారపు వెంకటయ్య మట్టిపల్లి బుచ్చయ్య నీల నరసయ్య చెన్నూరి రాజు చెన్నూరి పాపయ్య కాట కృష్ణ యాతం శ్రీను అన్నెపు రమేష్ నీల స్వదేశ్ సింగారపు రాజు వివిధ సొసైటీ ఉపాధ్యక్షులు కార్యదర్శులు డైరెక్టర్లు సభ్యులు పాల్గొన్నారు

## ఉగ్రవాద మూకలకు బుద్ధి చెప్పాలి

### సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 26 మేజర్ న్యూస్: పట్టణ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో వహల్గామ్ లో ఉగ్రవాదులు దాడిలో చనిపోయిన భారతీయులకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సొత్తుకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ వహల్గంలో టూరిస్ట్ లను టార్గెట్ చేసి భారతీయులపై విచక్షణ రహితంగా కాల్చి చంపిన ఉగ్రవాద సంస్థలను మట్టుబెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.శాంతియుతంగా ఉన్న భారతదేశంపై ఉగ్రవాదులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. స్థానిక కొమురయ్య భవన్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి పాకిస్తాన్, ఉగ్రవాద సంస్థలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆర్మీ రిక్రూట్మెంట్ నిర్వహించక మూడు సంవత్సరాలు గడుస్తుందని ఇప్పటికైనా ఆర్మీ బలగాలను పెంచాలని కోరారు. టూరిస్ట్ ప్రాంతాల్లో సెక్యూరిటీన్ని పెంచాలని కోరారు. మరోసారి ఉగ్రవాదులు దాడి చేయకుండా ప్రభుత్వం రక్షణ బలగాలతో చర్యలు చేపట్టాలని కోరారు.దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అగ్నివీర్ లాంటి రిక్రూట్మెంట్ కాకుండా పాత



పద్ధతిలోనే ఆర్మీ లోకి యువకులను తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు క్యాథరాజు సతీష్,నేరెళ్ల జోసెఫ్, జోగేష్, దొంతర అజయ్, మేడి శేఖర్, గోనల తిరుపతి, పీక రవికాంత్, యాకుబ్ పాషా, శ్రీనివాస్, ఐలి శరత్,మంచినీళ్ల వైకుంతం,రాజేందర్,పసునూటి మహేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లలో ఆదివాసీలకు అన్యాయం జరిగిందని ఎమ్ పిడీఓ కి వినతిపత్రం అందజేత.

**-తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ.**



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఏప్రిల్ 26.య్యారం మండలంలో కచనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్లల్లో స్థానికులకు కాకుండా ఎక్కడినుంచో వచ్చిన కొనిచర్ల మందాకిని,తూరుపాటి ఈశ్వరి,వీళ్లు ఇద్దరు కచనపల్లి కి వలస వచ్చిన వాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించారని మండల ఎమ్ పి డీ ఓ విజయ లక్ష్మి కి తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ వినతి పత్రం అందించారు.వలసవచ్చిన వాళ్లకు ఇండ్లు ఇవ్వడం మూలాన 5వ షెడ్యూల్ లో నివసిస్తున్న ఆదివాసులకు అన్యాయం జరుగుతుందనీ ఐదో షెడ్యూల్ భూభాగంలో నివసించే ఆదివాసులకే ఇండ్లు ఇవ్వాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ డిమాండ్ చేశారు.ఏలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా నీస్పాక్షపాతంగా ఇందిరమ్మ ఇండ్లను బయ్యారం మండలం మొత్తం ఇవ్వాలని బయ్యారం మండల కమిటీ తుడుం దెబ్బ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో ఏప అశోక్,హరీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ ఉగ్రదాడిని ఖండించలేని శాసన సభ్యురాలు రాజీనామా చేయాలి

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్**



పాలకుర్తి ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ (సూర్య)ఇటీవల కాలంలో భారత దేశ తల మాణికమైన కాశ్మీర్ లో పహాల్గావ్ ప్రాంతంలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దారుణంగా హిందువు అని నిర్ధారించుకొని మరీ అతి కిరాతకంగా మర్మాంగాల ప్రాంతంలో కాల్చి చంపారని,ఈదుచ్చర్యను కూడా ఖండించలేని దీనస్థితిలో ఉన్న స్థానిక గౌరవ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని ప్రతి దేశంలో ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కాబడిన ప్రతి ఒక్కరూ ఆ దేశం పట్ల వినయ విధేయతలు చాటుకొని సార్వభౌమాధికారాన్ని కాపాడుతారని,కానీ మన భారత దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు మాత్రం పక్కదేశాల పట్ల దేశభక్తిని చాటి ,ఈ దేశం పట్ల దేశభక్తిని నటిస్తారని,దేశ ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తున్నారని,రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి సరైన విధంగా బుద్ధి చెప్తారని అన్నారు.

# కొత్తపేట,గంధంపల్లిలో ఘనంగా బొడ్రాయి పండుగ వార్షికోత్సవాలు.

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే.**

బయ్యారం, మేజర్., న్యూస్ సూర్య.ఏప్రిల్ 26.బయ్యారం మండలం కొత్తపేట,గంధంపల్లి గ్రామంలో బొడ్రాయి దేవతలను ప్రతిష్ఠంచి ఒక సంవత్సరం పూర్తైన సందర్భంగా శనివారం గ్రామస్తులు బొడ్రాయి పండుగ వార్షిక ఉత్సవాలను నిర్వహించారు.ఈ ఉత్సవాలకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ముత్యాలమ్మ ఆలయాన్ని దర్శించుకున్నారు. బొడ్రాయి జలాభిషేకానికి గ్రామంలోని ఆడపడుచులు, మహిళలు పెద్ద ఎత్తున బొడ్రాయికి నైవేద్యాలు సమర్పించి జలాలతో అభిషేకం చేసి మొక్కులు తీర్చుకున్నారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ సకల దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని,గ్రామ దేవత ఆశీర్వాదంతో సకాలంలో వర్షాలు



కురిసి పాడిపంటలు సంవృద్ధిగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# మండలంలో ప్రజా సమస్యలు,మట్టి,ఇసుక మాఫియా పై చర్యలు తీసుకోవాలి.



**-కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ప్రెస్ క్లబ్ సభ్యులు.**

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య.ఏప్రిల్ 26.మండలంలో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో మండల ప్రజలు పడుతున్న అవస్థలను అలాగే మండల ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యల గురించి అలాగే ప్రభుత్వం ఇసుక,మట్టి అక్రమ రవాణా మాఫియాను ఆపడానికి ప్రత్యేక కార్యచరణ తీసుకున్న నేపథ్యంలో బయ్యారం,గార్ల,కొరవి సరిహద్దు మండలాల్లో ప్రవహిస్తున్న పాకాల వాగులో ఇసుక అక్రమ రవాణ పై ప్రత్యేకించి బయ్యారం మండలం లో జరుగుతున్న ఇసుక, మట్టి అక్రమ రవాణా కు సంబంధిత శాఖల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా చోరీ జరుగుతున్న వాటిపై ప్రెస్ క్లబ్ నమ్మదగిన సమాచారం ప్రకారం ఆయా ప్రాంతాలను పరిశీలించి నిఘా వేసి సంబంధిత శాఖ అధికారులకు జరుగుతున్న అక్రమాలపై సమాచారం ఇచ్చి, ఈ అక్రమాలను నిలువరించడానికి మీడియా పరంగా ప్రభుత్వ సొమ్ము వృధా కాకూడదనే ఉద్దేశంతో వార్త కథనాలు రాస్తే కొంతమంది పనిగట్టుకొని మీడియా ముసుగులో ఈ కథనాలు రాసిన వారిపై సోషల్ మీడియా లో వాస్తవాలను పక్కనపెట్టి వారికి అనుగుణంగా మండల ప్రజలను మభ్యపెట్టేలా పోస్టులు చేసి, లేని కుల ఉద్వేశాలను రెచ్చగొట్టి ప్రెస్ క్లబ్ సభ్యులపై ప్రత్యక్షంగా, పరోక్షంగా దాడులు చేసే ప్రయత్నం కొనసాగుతున్న నేపథ్యంలో గత నాలుగు రోజుల కాలంలో మండల పరిధిలో ఉన్న సోలెం వారి కుంటలో, మండల వ్యాప్తంగా ఉన్న చిన్న చెరువులలో, కుంటలలో మట్టిని జెసిబి యంత్రాలతో తరలిస్తూ క్యాష్ చేసుకుంటూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఉన్న సంఘటనలపై,గత నాలుగు రోజులుగా పలు పత్రికలలో కథనాలు వస్తున్నా, అధికారులు స్పందించడం లేదని బయ్యారం మండల కేంద్రంలో భూభారతి రెవెన్యూ అవగాహన సదస్సు సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న కోదండ రామ చంద్ర స్వామి ఫంక్షన్ హాలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కి బయ్యారం ప్రెస్ క్లబ్ (348/2021), అధ్యక్షుడు సంకపల్లి సుమన్ రెడ్డి, క్లబ్ సభ్యులు కలిసి వివరించి,ఫిర్యాదు చేశారు.దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, మండలంలో మట్టి,ఇసుక మాఫియా పై విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అధ్యక్షులు మీడియాకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పి సి డబ్ల్యూ రిపోర్టర్ కపిల్, దిశా రిపోర్టర్ ఇంద్రారెడ్డి,వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# మేడే ను జయప్రదం చేయండి..




**సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి..**

కేసముద్రం,ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ (సూర్య):ప్రపంచ కార్మిక దినోత్సవం అయిన మే డే ను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారధి సారథి పిలుపునిచ్చారు. శనివారం కేసముద్రం మండలం పెద్ద మోరి తండ లోని కొత్తూరులో సిపిఐ మండల సమితి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా బి.విజయ సారధి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ బహుళ జాతి సంస్థలకు వత్తాసు పలుకు తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ఊడిగం చేస్తుందన్నారు. అనేక సంవత్సరాల నుంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు,యాజమాన్యాలకు తొత్తుగా మారిందని ఆరోపించారు. రైతు వ్యతిరేక చట్టాన్ని తీసుకొచ్చి రైతులను తన భూముల్లోనే కూలిగా మార్చే విధానాలను తెచ్చిందన్నారు.మే డే స్ఫూర్తితోనే కేంద్ర ప్రభుత్వం అనుసరించే విధానాలపై ఐక్యంగా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్, షేక్ ఇమామ్, ఉపేందర్, సామ సారయ్య, సుధాకర్ గురువయ్య, నరేందర్, నల మాస వీరస్వామి,రవి తదితరులు పాల్గొన్నారు.

## 29న వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో మన పండుగలు

హనుమకొండ, ఏప్రిల్ 26 ,మేజర్ న్యూస్ సూర్య,ఈ నెల 29న వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మన పండుగలు పేరుతో కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంస్థ చైర్మన్ మొహమ్మద్ సిరాజుద్దీన్, అధ్యక్షులు ఆచార్య సురేష్ లాల్, ప్రధాన కార్యదర్శి శ్రీపాద సుధాకర్ రావు, కోశాధికారి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉగాది, రంజాన్,మహావీర్ జయంతి,శ్రీరామ నవమి,అంబేడ్కర్ జయంతి,గుడ్ ఫ్రైడే,ఈస్టర్ ఫెస్టివల్ తదితర పండుగలను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో మత సామరస్యానికి ప్రతీకగా మన పండుగలు పేరుతో కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితీగ వస్తుందని అందులో భాగంగా ఈ నెల 29 సాయంత్రం 5.30 గంటలకు హనుమకొండ నయీంనగర్ లోని వాగ్దేవి డిగ్రీ కళాశాల ఆవరణలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భిన్న మతాల వంటకాలతో పీస్ ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సమాజ సేవ చేస్తున్న అయిదుగురికి శాంతి మిత్ర బిరుదుల ప్రదానం ఉంటుందని ఇందులో హిందూ,ముస్లిం,సిక్కు,క్రైస్తవులకు ఒక్కొక్కరికి బిరుదు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు,సామాజికవేత్తలు, మేధావులు, విద్యావేత్తలు,కళాకారులు, తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు

## ప్రవేశ పరీక్షల కొరకు ఏర్పాట్లు పూర్తి ....డాక్టర్ రవీందర్ రెడ్డి.

మహబూబాబాద్ ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ (సూర్య)మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షల కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి తెలిపారు. జిల్లాలో తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షల కొరకు ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు ఉండబడినటువంటి ఖాళీల కొరకు 27 ఏప్రిల్ 2025( ఆదివారం) రోజున ఆరవ తరగతి వారికి ఉదయం 10:00 గంటల నుండి 12 గంటల వరకు అలాగే ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఖాళీలు ఉన్న సీట్ల కొరకు మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడును. ఆరో తరగతి లో ప్రవేశం కొరకు జిల్లాలో 885 మంది విద్యార్థుల హాజరవుతారనీ, అలాగే ఏడు నుండి పదో తరగతి వరకు 643 విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. ఈ పరీక్షలు జిల్లాల మొత్తము1) మహబూబాబాద్ పట్టణంలో టీఎస్ఎంఎస్ అనంతారము 2) జడ్ పి హెచ్ ఎస్ బాలికల ఉన్నత పాఠశాల యందు 2) కే సముద్రం మండలంలో టీఎస్ఎంఎస్ కల్వల నందు 4) కొరవి మండలం టీఎస్ఎంఎస్ నేరడా నందు 5) డోర్నకల్ మండలం నందు టీఎస్ఎంఎస్ చిలుకూడు నందు 6) మరిపెడలో టీఎస్ఎంఎస్ పాఠశాల యందు 7) తొర్రూరు మండలంలో టీఎస్ఎంఎస్ గుర్తూరు నందు 8) టీఎస్ఎంఎస్ నెల్లికుదురు నందు 9) టీఎస్ఎంఎస్ నరసింహుల పేట పాఠశాలల లో ప్రవేశ పరీక్ష నిర్వహించబడునని, పరీక్షా కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయబడ్డాయని తెలిపారు.. విద్యార్థులు ఒక గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్షా కేంద్రాల లోకి ఫోన్లు,ఎలక్ట్రానిక్ గాడ్జెస్ లాంటివి నిర్వాహకులు, విద్యార్థులు తీసుకురాకూడదన్నారు.సిఎస్, డీఈవోలు పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. ఇతర వివరాలకు ఏసీజిఇ మందుల శ్రీరాములు ను చరవాణి 9849761012 ద్వారా సంప్రదించాలని కోరారు

# లేబర్ కోడ్ ల రద్దు కై పోరాటాలని తీవ్రతరం చేద్దాం




### 139 వ మే డే ను జయప్రదం చేయండి.- ఐ ఎఫ్ టి యు

మహబూబాబాద్ ఫిబ్రవరి 26,మేజర్ న్యూస్( సూర్య)మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య భవనంలో భారత కార్మిక సంఘాల సమస్య (ఐ ఎఫ్ టీ యు) ఆధ్వర్యంలో 139 వ మేడే వాల్పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ హలవత్ లింగన్న, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పర్వత కోటేష్ లు మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ సర్కార్ కార్మిక వర్గం తో పాటు వివిధ రంగాలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని పైగా తమ న్యాయమైన సమస్యల పై పోరాడే ప్రజల్ని, కార్మికుల్ని, రైతుల ను అణిచివేతకు గురిచేస్తుందని, ప్రశ్నించే గొంతుల పై హిందుత్వ మతోన్మాద సర్కార్ ఫాసిస్టు చర్యలు కొనసాగిస్తుందన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందనీ,కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 49 లేబర్ చట్టాలను నాలుగు కోడ్ లుగా కుదించి కార్మికులను బడా పెట్టుబడిదారులకు తాకట్టు పెట్టే కుట్రలకు ఒడిగట్టిందన్నారు. 139 వ మే డే సందర్భంగా ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా లేబర్ కోడ్ లను రద్దుచేసి గత కార్మిక చట్టాన్ని కొనసాగించాలని, ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు, స్కీం వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని, నియంత్రణ చేయాల్సింది గ్లోబల్ పెట్టుబడి ని తప్ప గ్లోబల్ శ్రమశక్తిని కాదని తదితర డిమాండ్స్ కోసం 139 మే డే ప్రత్యేకంగా ఐ ఎఫ్ టీ యు జాతీయ కమిటీ పిలుపునిచ్చిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాన్ని ఆపాలని, కనీస వేతనము నెలకు 26.000 ఇవ్వాలని, అసంఘటిత రంగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఎండి జబ్బర్, కోశాధికారి కామ్రేడ్ తెలబోయిన లక్ష్మయ్య, ఐఎఫ్టియు నాయకులు సురేష్, లింగన్న, రామ్మూర్తి,ఉప్పలయ్య, శ్రీను, వీరభద్రం,గుర్రాల శ్రీను, వెంకన్న, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమపాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలి



-ఐటిడిఎ పిడి చిత్ర మిశ్రా

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్.26మేజర్ న్యూస్ (సూర్య):గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుపబడు చున్న ఆవుమపాఠశాలలు, వసలు గృహాలు తిరిగి పాఠశాలలు ప్రారంభవమై నాటికి ప్రధానోపాధ్యాయులు, డిప్యూటి వార్డేన్లు, ఇంజనీరింగ్ అదికారులతో సమన్వయం చేసుకొని, పాటశాలలోని విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా, అన్ని సౌకర్యాలు సమకూర్చి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని, దీనికి హెడ్ మాస్టర్, వార్డెన్ లు ప్రత్యేక బాద్యతలు తీసుకోవాలిని ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్రా అన్నారు. మహబూబాబాద్ మండలం లోని ముత్యాలమ్మగూడెం గిరిజన ఆశ్రమ బాలికోన్నత పాఠశాలను సందర్శించి, టాయిలెట్ల డైనింగ్, రూఫ్, కాంపౌండ్ వాల్, మైనర్, మేజర్ రిపేర్లు వెంటనే మరమ్మత్తులు చేయాల్సిందిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాల కులు దేశీరాం, హెచ్.ఎం. కోటేశ్వరి, ఇంజనీరింగ్ అదికారులు పాల్గొన్నారు.

# వంగపల్లి లో ట్రాక్టర్ బోల్తా





### - 12 మందికి గాయాలు

### - మెరుగైన వైద్యం కోసం ముగ్గురిని ఎంజీఎం తరలింపు

కమలాపూర్ ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామానికి చెందిన 19 మంది కూలీలు అదే గ్రామంలో పనుల నిమిత్తం ట్రాక్టర్ లో వెళ్లి వస్తుండగా అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా పడింది. 19 మందిలో 12 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. వారిని కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకురాగా డాక్టర్ వరుణ్ కుమార్ వైద్య బృందం వారికి ప్రథమ చికిత్స అందించారు. అందులో ముగ్గురికి స్కానింగ్ కోసం అంబులెన్స్ సహకారంతో ఎంజీఎం ఆసుపత్రికి పంపించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి ఆసుపత్రికి వచ్చి గాయాలు అయిన వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. స్కానింగ్ కోసం ఎంజీఎం వెళ్లిన వారికి త్వరగా స్కానింగ్ జరిగేలా చూడాలని ఎంజీఎం సూపరింటెండెంట్ కి ఫోన్ లో మాట్లాడారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ని కలిసిన టీజీఓ సంఘం నాయకులు




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26,మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నూతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భూక్య రవి రాథోడ్ ను మర్యాద పూర్వకం గా కలిసి శాలువా తో ఘనంగా సన్మానించి బొకేలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు మహ్మద్ రఫీ మాట్లాడుతూ జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖలోని గెజిటెడ్ అధికారులు అందరూ అంకితభావంతో పనిచేస్తారని వారి యొక్క సమస్యలు ఏమైనా ఉంటే మీ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకుంటామని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలోని గెజిటెడ్ అధికారులు అందరూ వారి యొక్క సమస్యలను తమ దృష్టికి తీసుకొని వస్తే వాటిని సామరస్య పూర్వకముగా పరిష్కరించు కుందామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం కార్యదర్శి కొప్పు ప్రసాద్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డిప్యూటీ పారామెడికల్ అధికారులు లవరం, వాల్యా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో మధ్యవర్తులను నమ్మొద్దు ఎంపీఓ నాగరాజు



భీమదేవరపల్లి, ఏప్రిల్ 26(మేజర్ న్యూస్ సూర్య):ఇల్లు లేని వారికి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో మధ్యవర్తులను నమ్మవద్దని, నిజమైన అర్హులనే ఎంపిక చేస్తామని ఎంపీఓ నాగరాజు అన్నారు. శనివారం మండలంలోని గాంధీనగర్ గ్రామంలో ఎంపీఓ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇందిరమ్మ ఇంటి కమిటీ సభ్యులచే ప్రాథమికంగా ఎంపిక చేసిన లబ్ధిదారులు నివసిస్తున్న ఇండ్లను, వ్యవసాయ బావుల వివరాలను వారి ఆర్థిక పరిస్థితిని పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ నియమ నిబంధనలను, ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించే విధానాన్ని వివరించారు. ఏమైనా సందేహాలు ఉంటే అధికారులను అడిగి తెలుసుకోవాలని తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి భాస్కర్ ఉన్నారు.

# జూనియర్ సివిల్ జడ్జి తిరుపతికి ఘనంగా వీడ్కోలు





మహబూబాబాద్ ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా మూడున్నర సంవత్సరాల పాటు పనిచేసి మేడ్చల్ మల్కాజిగిరికి బదిలీపై వెళ్తున్న జూనియర్ సివిల్ జడ్జి తిరుపతికి న్యాయశాఖ ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సేవలను కొనియాడారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ తిరుపతి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తూ జిల్లాలోని మరో రెండు కోర్టులకు ఏకకాలంలో అదనపు బాధ్యతలు నిర్వహించి రెగ్యులర్ కోర్టులోనే కాకా లోక్ అదాలత్ లో కూడా వేలాది కేసులను పరిష్కరించి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారని, తన దగ్గర పనిచేసే ప్రతి ఉద్యోగి అభిమానాన్ని చూరగొన్నాడని, ఇదే స్ఫూర్తిని కొనసాగించి తను వెళ్లే కోర్టులో కూడా ఎక్కువ కేసులను పరిష్కరించి న్యాయశాఖకు మంచి పేరు తేవాలని, కుటుంబసభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జడ్జి తిరుపతి మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జడ్జికి, సీనియర్ సివిల్ జడ్జికి కృతజ్ఞతలు, సహకరించిన న్యాయశాఖ ఉద్యోగులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ శాలిని సాకెల్లి, జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతికుమార్, సీనియర్ సూపరింటెండెంట్లు శైలజ, మూర్తి, సంతోష్ కుమార్, సూపరింటెండెంట్లు డోలి అనిల్, వెంకన్న, అమరేందర్, పూస శ్రీనివాస్, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పోలేపల్లి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ముబీన్ అహ్మద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధర చెల్లించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.



డీసీసీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు.

నర్సంపేట, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ (సూర్య): అశోక్ నగర్ ,అయోధ్య నగర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తక్కల్లపల్లి రవీందర్ రావు. శనివారం ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామంలో ఎం ఎ సి ఎస్ కి చెందిన కాకతీయ రైతు సంఘం మరియు అయోధ్యనగర్ గ్రామంలో అయోధ్య నగర్ రైతు సంఘుల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ప్రారంభించిన రవీందర్ రావు. ఈ సందర్భంగా శ్రీ తక్కల్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ రైతులు తాము ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర రావాల్సిన అవసరం ఉందని,అందుకే తెలంగాణ రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు క్వింటాకు 2320 రూపాయల గిట్టుబాటు ధరను చెల్లిస్తోందని,దానితో పాటు ఒక క్వింటాకు 500 రూపాయల బోనస్ ను ఇస్తోందని అన్నారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని స్థానిక సంఘాల ద్వారా ఏర్పాటు చేయబడిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని, అలాగే ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ ను పొందాలని కోరారు. తెలంగాణలో రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని,అందుకే రాష్ట్రం లోని రైతులందరికీ 2లక్షల లోపు ఉన్న ఋణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని, రైతులందరూ అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధన ప్రకారం తేమ శాతం, తాలు, చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అశోకనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గౌడ్ , గట్టిసారంగపని అయోధ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్న సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుత్ మాజీ వార్డ్ మెంబర్ పొనుగోటి ప్రవీణ్ రావు బీసీ సెల్ అధ్యక్షులు కాదురు సారయ్య కదులు సమ్మయ్య బొంపల్లి అనిల్ రావు పెండ్లి కొంత%శీ% రాజు సీనియర్ నాయకులు ఇరుకు ప్రభాకర్ రావు ఇరుకు సాగర్ రావు,జాడి వెంకటేష్, కుస మునీందర్, దొడ్డ మురళి, బండి సంజీవ బుర్ర మురళి బానోత్ మల్లేష్ బానోతు విజయ్ అలవాల రమేష్ వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ రజితోత్సవ సభకు లక్షలాదిగా హాజరవుతున్నారు

ఆత్మకూరు, ఏప్రిల్ 26 ,మేజర్ న్యూస్ (సూర్య):ఆదివారం 27 వ తారీకు న జరగబోయే బి ఆర్ ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలనీ బి ఆర్ స్ నాయకులు పొగాకుల సంతోష్ గౌడ్ పిలుపు నిచ్చారు ఆత్మకూరు మండల కేంద్రం లో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ రజతోత్సవ సభకు అన్ని గ్రామాల నుండి బిఆర్ఎస్ శ్రేణులు మహిళలు స్వచ్ఛందంగా బయలుదేరుతున్నారు కాంగ్రెస్ పాలనా లో విసుగు చెందిన తెలంగాణ ప్రజలు మళ్ళీ కే సి ర్ పాలనే కావాలి అని కోరుకుంటూన్నారు అని సంతోష్ గౌడ్ అన్నరు ఈ సమావేశం లో మాజీ ఏఎంసి డైరెక్టర్ డాక్టర్ పైడి , వార్డ్ మెంబెర్స్ ప్రవీణ్ రెడ్డి ,బయగాని రాజేందర్ గౌడ్, బి సదానందం పిఎసిఎస్ డైరెక్టర్ ,కోడూరి రమేష్ గౌడ్ బి ఆర్ ఎస్ నాయకులు మంద ల తిరుపతి రెడ్డి కోడూరి రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు



# సామాజిక సేవలో డాక్టరేట్ అవార్డు సాధించిన రాపాక శ్రీశైలం



దేవరుప్పుల ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త రాపాక శ్రీశైలం చేస్తున్న సేవలను గుర్తించి హెచ్ఎస్సి యూనివర్సిటీ (నాటా యూఎస్ఏ) హైదరాబాద్ వారు గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేశారు. యూనివర్సిటీకి చెందిన డాక్టర్ ఆనంద్, డాక్టర్ ప్రసాద్ ల చేతుల మీదుగా శనివారం డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పట్టా పొందిన రాపాక శ్రీశైలం మాట్లాడుతూ గతంలో అనియత విద్యా కేంద్రంలో కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా సేవలందించానని, ఏఎస్పి స్వచ్ఛంద సంస్థలో మహిళా సాధికారత దిశగా దేవరుప్పుల చేర్యాల స్టేషన్ ఘన్పూర్ మండలాలలో బ్రాంచ్ మేనేజర్ గా విధులు నిర్వర్తించి మహిళా ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరిగిందని, తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రముఖ ఉద్యమకారుడుగా గుర్తింపు పొందానని, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు దళితులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను ఖండించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ వాడుకుని ఎంతోమంది అభాగ్యులకు న్యాయం జరిగే దిశగా కృషి చేయడం జరిగిందని, మహనీయుల ఆలోచన విధానంలో కులాంతర వివాహం చేసుకొని ఆదర్శంగా నిలిచానని, సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండి అనేక రకాల సేవా కార్యక్రమాల్లో పాల్గొని పేరు ప్రఖ్యాతులు పొందినందుకుగాను హెచ్ఎస్సీ యూనివర్సిటీ హైదరాబాద్ వారు నేను చేసిన సేవను గుర్తించి గౌరవంగా డాక్టరేట్ అవార్డు ప్రధానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ అవార్డు మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి స్ఫూర్తిని అందిస్తుందని నాకు అవార్డు రావడానికి సహకరించిన యూనివర్సిటీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## ఎమ్మెల్యే నాగరాజు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

### మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర్ అడుప మహేష్



వరంగల్ టౌన్ ,ఏప్రిల్ 26 ,మేజర్ న్యూస్ సూర్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గెలిచిన నుండి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేస్తుంటే ఓర్వలేని బిఆర్ఎస్ పార్టీ తొత్తురాజేష్ నాయక్ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై సోషల్ మీడియా వేదికగా ఇష్టానుసారంగా అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా పాలనాపరమైన విషయాలను ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని అవహేళనగా మాట్లాడిన రాజేష్ నాయక్ పై పోలుసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర్ అడుప మహేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ఇలాంటి వ్యక్తులు సోషల్ మీడియాలో రూమర్లు సృష్టిస్తూ ప్రభుత్వం పై కాంగ్రెస్ ఎమ్మెల్యే లు మహిళ మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఇలాంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ వారు కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఊరువాడ ఉప్పెనల కదలాలి



### పాలకుర్తి సత్తా చూపాలి...!!
### రజతోత్సవ సభను విజయవంతం చేయాలి
### పాలకుర్తి మాజీ జడ్పీటీసీ పూస్కూరి శ్రీనివాస్ రావు

పాలకుర్తి ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ (సూర్య)బీఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలనీ పాలకుర్తి మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు అన్నారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం పాలకుర్తి మండల కేంద్రంలోని విస్నూర్ గ్రామంలో వరంగల్ భారీ బహిరంగ సభకు భారీగా తరలిరావాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రజితోత్సవ వేడుకల సందర్భంగా పల్లెలని గులాబీమయం కావాలన్నారు. ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసి గులాబీ శ్రేణులు భారీ బహిరంగ సభకు తరలి రావాలని ఆయన కోరారు. అనంతరం రజితోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విస్నూర్ మాజీ ఎంపీటీసీ మాటూరి యాకయ్య, మాజీ సర్పంచ్ నకీర్త యాకయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండీ. అఫ్రోజ్, ప్రధాన కార్యదర్శి బేజాడి సురేష్,దొంతమల్ల గణేష్ నాయకులు తక్కళ్లపల్లి చలపతి రావు,వెన్నమనేని రమేష్ రావు,ఐలేని ప్రవీణ్ రావు,నకీర్త కిరణ్ కుమార్,పూజారి ఆనంద్,శిరిగనేని సోమేశ్వరరావు,నకీర్త శ్రీనివాస్,వెన్నమనేని చిన్న వెంకట్ రావు,వర్ధమాన్ శ్రీనివాస్,పోలస యాకయ్య,నకిర్త బీరప్ప,బాలగాని వెంకన్న,పోలస అనిల్,బాలగాని సమ్మయ్య,మొలుగురి కొమురయ్య,పోలాస ఉప్పలయ్య యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# రైతుల వడ్లను కొనుగోలు చేయకుండా జాప్యం చేస్తున్న కొనుగోలు కేంద్రాలు



### -తొర్రూరు.డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ఊడుగుల లింగన్న

దంతాలపల్లి ఏప్రిల్26, (సూర్య న్యూస్) మండల కేంద్రంలో రైతులు వడ్లను కొనుగోలు కేంద్రాల్లో పోసి రోజులు గడుస్తున్న కాంటాలు పెట్టకుండా జాప్యం చేసేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తో డివిజన్ కార్యదర్శ ఉడుగుల లింగన్న అన్నారు శనివారం కొనుగోలు కేంద్రాలు పరిశీలన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు. ఇప్పటికీ 500 బోనస్ ప్రభుత్వం వేస్తామన్న బోనస్ ఇప్పటికీ రాలేదు యసంగి సీజన్ కైనా పడేవిధంగా చూడాలని రైతులకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని.. కనీసం మద్దతు ధర కల్పించాలని అదేవిధంగా ఎం ఎస్ పి. వర్తింపజేయాలని. చెప్పి కొనుగోలు కేంద్రాల పరిశీలనలో భాగంగా ఈరోజు దంతాలపల్లి మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాలను న్యూడెమోక్రసీ బృందం ఆధ్వర్యంలో పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ లింగన్న. దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర .యాకన్నలు.మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో దాన్యం భారీగా వస్తుండడంతో కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు నిదానంగా జరుగుతున్నాయి ఎండ తీవ్రంగా ఉండడంతో కొనుగోలు కేంద్రాల్లో సరైన వస్తువులు లేక వడదెబ్బతో రైతులు మరణిస్తున్నారు కొనుగోలు కేంద్రాల వద్ద టెంటు మంచినీటి సౌకర్యం మజ్జిగ లాంటి వసతులు కల్పించాలని కాంటాలు ఒకటి రెండు కాకుండా నాలుగు ఐదు కాంటాల ను ఏర్పాటు చేసి కాంటాలను వెంటనే వేసి రైతులను ఆదుకోవాలని ధాన్యం తరలించడానికి లారీలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్..చేశారు . ఈ కార్యక్రమంలో. ఐ ఎఫ్ టి యు డివిజన్ కార్యదర్శి ఎస్ కె. సాజన్. ప్రదీప్ రెడ్డి. దాసరి యాకన్న మాసిరెడ్డి వెంకటరెడ్డి కందుకూరి ఉప్పలయ్య శ్రీను జాటోతు సర్పం మందటి సత్యనారాయణ రెడ్డి బండి జ్యోతి లింగన్న శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య.

## -బలపాల ప్రాథమిక పాఠశాల

## హెచ్ ఎం టి. సునీత

కురవి ఏప్రిల్ 26,మేజర్ న్యూస్ (సూర్య ):ప్రభుత్వ పాటశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని బలపాల ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం టి. సునీత అన్నారు. సోమవారం వేసవి సెలవుల్లో బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సునీత మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి పిల్లల్ని చేర్పించే బాధ్యత మీది - బోధనా బాధ్యత మాది అని హామీ ఇచ్చారు.

నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తామని, చిన్నారుల బంగారు భవిష్యత్తుకు భరోసా మాదని అన్నారు. విద్యార్థుల తల్లి తండ్రులు 25 మంది పిల్లల్ని చేర్పించుటకు సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు పంపించే పిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో ఉచితం గా కల్పించే సదుపాయాలను కరపత్రాల ద్వారా వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం టి.మమత వి.జ్యోతి టి. రామారావు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పద్మ,



ప్రాథమిక పాఠశాల బలపాల విద్యార్థుల తల్లి తండ్రులు ఎన్. వెంకటేశ్వర్లు, పరుశ లింగం,డి. వెంకటేశ్వర్లు, బిక్షం, విష్ణువర్ధన్, సర్వేశ్,నాగరాజు, పి. వెంకటేశ్వర్లు, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాం మృతులకు జర్నలిస్టుల నివాళులు

## అమాయకులపై దాడి

## మానవత్వాన్ని మంటగలిపింది..

## ఎస్ఐ మురళీధర్ రాజ్..

కేసముద్రం, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ (సూర్య):
కాశ్మీర్ లోని పహల్గంలో జరిగిన ఉగ్రవాద దాడిలో మృతి చెందిన అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ,ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో శనివారం జర్నలిస్టుల ఆధ్వర్యంలో మార్కెట్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి మౌనం పాటించి, నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉగ్రదాడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ మురళీధర్ రాజ్ మాట్లాడుతూ... అమాయకులపై దాడి మానవత్వాన్ని మంటగలిపిందని,శాంతి స్థాపన కోసం జరుగుతున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఉగ్రదాడులకు పాల్పడడం అభివృద్ధికి తిలోదకంగా మారుతుందని పేర్కొన్నారు.అదేవిధంగా జర్నలిస్ట సత్యనారాయణ మాట్లాడుతూ...పర్యాటకుల బృందాన్ని లక్ష్యంగా చేసుకొని జరిగిన ఉగ్రవాద దాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. కుటుంబ సమేతంగా విహార యాత్రకు



వెళ్లిన పర్యాటకులపై జరిగిన ఈ కిరాతక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు అనంతరం అమరులైన మృతుల కుటుంబాలకు జర్నలిస్టులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో వేల్పుల రాజు యాదవ్, జర్నలిస్టులు గాజుల రవి,పి.రవిచంద్ర,శీలం దామోదర్,వేల్పుల రేవంత్,గంధసిరి యాకన్న, సోమారపు శ్రీరాములు, జన్ను శ్రీనివాస్, మిట్ట గడుపుల మహేందర్, చంద్రగిరి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు బైక్ దొంగల అరెస్ట్, రిమాండ్ కు తరలింపు

## - దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు

దంతాలపల్లి ఏప్రిల్26 (సూర్య న్యూస్) మండలంలోని ఒక గ్రామంలో బాణోత్ భద్రు బైక్ దొంగతనం అయింది. ఆ కేసులో ముగ్గురు దొంగల పట్టివేత,వారి వద్ద నుండి నాలుగు బైకులు స్వాధీనం రిమాండ్ కు తరలించడం జరిగింద దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు తెలియజేసా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . వీరు తొర్రూరు సర్కిల్ లో పలు పోలీస్ స్టేషన్ ల పరిధుల్లో బైక్ లు తొంగిలించినట్లు తెలియజేశారు నిందితుల వివరాలు.చింతలపల్లి గ్రామానికి చెందిన ఎస్.కె.మహమ్మద్ వయసు 24 సంవత్సరాలు మణికంత మరియు బెరిశెట్టి గూడెం గ్రామానికి చెందిన మిడతపల్లి నవీన్ వయసు 22 సంవత్సరాలు వీరి వివరాలు తెలియజేశారు